RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS



We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 28 మే 2026 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:303

# ప్రతి గ్రామానికి టీ-ఫైబర్ ఇంటర్నెట్ :

## అమెండేడ్ భారత్‌నెట్ కార్యక్రమం (ABP) కింద తెలంగాణలో టీ-ఫైబర్ ప్రాజెక్టు అమలు

### టీ-ఫైబర్ ప్రాజెక్ట్ పై కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి డి. శ్రీధర్ బాబు వీడియో కాన్ఫరెన్స్



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి

హైదరాబాద్:అమెండేడ్ భారత్‌నెట్ ప్రోగ్రామ్ (ఏబీపీ) కింద తెలంగాణలో టీ-ఫైబర్ ప్రాజెక్టు అమలుపై కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మంత్రి డి. శ్రీధర్ బాబుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

అమెండేడ్ భారత్‌నెట్ ప్రోగ్రాం సజావుగా అమలు చేసే దిశగా ముఖ్యమంత్రి కొన్ని కీలక అంశాలను సింధియా దృష్టికి తీసుకువెళ్లారు. అమలు కు సంబంధించిన ఒప్పందాన్ని త్వరితగతిన కుదుర్చుకోవడం, పెండింగ్‌లో ఉన్న నిధుల విడుదలను వేగవంతం చేయడం పై చర్చించారు.

మండలం నుండి గ్రామ పంచాయతీ రింగ్ నెట్‌వర్క్ ఆస్తులను డిజిటల్ భారత్ నిధికి బదిలీ చేయడంపై స్పష్టమైన విధానం ఏర్పాటు చేయడం పై కూడా కేంద్ర మంత్రి సింధియాతో ప్రస్తావించారు. వీటిపై సింధియా సానుకూలంగా స్వీకరించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సీఎం స్పెషల్ సెక్రటరీ బి. అజిత్ రెడ్డి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ డి. అనుదీప్, ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి బలమైన హై-స్పీడ్ ఇంటర్నెట్ అందించాలనే తెలంగాణ దార్శనికతపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఈ లక్ష్యం సాధించడానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.


తెలంగాణ కోసం భవిష్యత్తును తీర్చిదిద్దే బలమైన నెట్‌వర్క్ కోసం ఒక స్పెషల్ పర్పస్ వెహికిల్ ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించడం, కేంద్రం తో ఒప్పందం కుదుర్చుకోవడంతో, నిజమైన డిజిటల్ తెలంగాణకు పునాది పడనుంది. రాష్ట్రంలో ఏకీకృత డిజిటల్ వెన్నెముక వైపు నిర్ణయాత్మకంగా ముందుకు సాగుతోంది. టీ-ఫైబర్ నెట్‌వర్క్ ప్రతి గ్రామ పంచాయతీని రింగ్ ఆర్కిటెక్చర్ ద్వారా అనుసంధానించనుంది.

రింగ్ ఆర్కిటెక్చర్ ద్వారా ఒక మార్గంలో అంతరాయం ఏర్పడినా, ప్రత్యామ్నాయ మార్గం ద్వారా సేవలు నిరంతరం కొనసాగుతాయి. తద్వారా గ్రామీణ తెలంగాణకు నిజమైన నిరంతర హై-స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ అందనుంది.

మొదటి దశలో దెబ్బతిన్న నెట్‌వర్క్ ఉన్న ఉమ్మడి నిజామాబాద్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల్లోని 3,089 గ్రామాలకు డిజిటల్ కనెక్టివిటీ పునరుద్ధరణ చేపట్టనున్నారు.

అమెండేడ్ భారత్‌నెట్ ప్రోగ్రామ్ కింద ఈ గ్రామాలను ఆధునిక, భవిష్యత్తు అవసరాలకు సరిపడే ఫైబర్ మౌలిక సదుపాయాలతో రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలతో సమానంగా అనుసంధానిస్తారు.

# తుమ్మిడిహెట్టి బ్యారేజ్‌పై మహారాష్ట్ర సీఎంకు రేవంత్ లేఖ



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి

తుమ్మిడిహెట్టి బ్యారేజ్ ఎత్తు, నిర్మాణంపై మహారాష్ట్రతో చర్చించేందుకు తెలంగాణ ప్రభుత్వం అడుగు ముందుకేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు లేఖ రాశారు. తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధి బృందంతో సమావేశానికి సమయమివ్వాలని, అనుకూలమైన తేదీని త్వరగా ఖరారు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత--చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టులో భాగంగా తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజ్ నిర్మించాల్సి ఉంది. మొదటి ప్రతిపాదనలో ఈ బ్యారేజ్ 152 మీటర్ల ఎత్తు నిర్మించాలనుకున్నారు. 2016 ఆగస్టు 23న జరిగిన ఇంటర్ స్టేట్ బోర్డు సమావేశంలో తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తున బ్యారేజ్ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. అవసరమైన అనుమతులకు సహకారం అందిస్తామని కూడా మహారాష్ట్ర అప్పట్లో తెలిపింది.

ఇటీవల ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టును పూర్తి చేయాలని నిర్ణయించిన తెలంగాణ ప్రభుత్వం ఈ అంశాన్ని పున: సమీక్షించింది. 148 మీటర్ల ఎఫ్ఆర్ఎల్ ఉత్తర తెలంగాణ నీటి అవసరాలకు సరిపోదని నిపుణుల సూచనలతో అంచనాకు వచ్చింది. అందుకే ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల్లో సాగునీరు, తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తుపై మరోసారి చర్చ అవసరమని సీఎం రేవంత్ రెడ్డి తన లేఖలో ప్రస్తావించారు. 148 మీటర్ల కంటే కొంత ఎక్కువ ఎఫ్ఆర్ఎల్ పరిశీలించినా, మహారాష్ట్రలో ముంపు ప్రభావం తక్కువగానే ఉంటుందని సీఎం వివరించారు. ఎఫ్ఆర్ఎల్ పెరిగితే గ్రావిటీ ద్వారా తెలంగాణకు నీటిని తెచ్చుకునే వీలుందని ప్రస్తావించారు.

# అర్హులైన ప్రతి నిరుపేదకు 2 బిహెచ్‌కే ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## -- మంత్రి శ్రీధర్ బాబు






మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం

మే 27:బుధవారం కూకట్పల్లి నియోజకవర్గంలోని కైతలాపూర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయింపు కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఛీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సి నవీన్ రావు, కూకట్ పల్లి ఎంఎల్ఎ మాధవరం కృష్ణారావు, కమ్మ సంఘం అధ్యక్షులు బండిరమేష్, జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిజమైన పేదవారికి 2 బిహెచ్ కె ఇళ్లు అందించే శుభకార్యంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఫతేనగర్ పరిధిలోని అమృత్ నగర్ తండా నిర్వాసితులకు 62 మంది గిరిజన నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కేటాయించడం జరిగిందన్నారు. ప్రతి నియోజకవర్గానికి అందించే 3500 కేటాయించే ఇందిరమ్మ ఇళ్లలో భాగంగా స్థలం ఇళ్లు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లు కట్టించేందుకు ఏలాంటి వివక్షత లేకుండా దశల వారీగా 5 లక్షలరూపాయలు నగదును అందిస్తామన్నారు. 2హైదరాబాదును విశ్వనగరంగా అభివృద్ధి పరిచేందుకు మౌలిక సదుపాయాలైన రోడ్డు, డ్రైనేజి, మంచి నీటి వ్యవస్థ లను ఆధునీకరించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఫ్లైఓవర్లు,రోడ్డు విస్తరణకు 15.5 కోట్ల అభివృద్ధ పనులకు శంఖు స్థాపన చేయడం జరిగింది. యువతకు ఉపాధి, ఉద్యోగం కల్పించడానికి ప్రభుత్వం అనేక వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను అందించి వారీ కాళ్ల పై వాళ్లు నిలబడేందుకుఈ ప్రభుత్వం చిత్తశుద్దితో పని చేస్తుందన్నారు. స్వయం సమృద్ధి పథకాల ద్వారా ఇందిరమ్మ ఇళ్లు,మహాలక్ష్మి, గృహజ్యోతి, చేయూత పెన్షన్లు, కల్యాణ లక్ష్మి / షాదీ ముబారక్, మహిళా శక్తి -- బ్యాంక్ లింకేజ్, వడ్డీలేని రుణాలు,కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలు మహిళా సాధికారత కోసం ఎంతో దోహదపడుతున్నారు. కూకట్పల్లి నియోజకవర్గం అభివృద్ధికి పార్టీలకు అతీతంగాఅందరూ కలిసి ముందుకురావాలన్నారు. భవిష్యత్తులో ఢిల్లీ లాగా హైదరాబాదు కాలుష్య భారిన పడకుండా నివారణ చర్యలో భాగంగా మూసీ నది ప్రక్షాళన, చెరువుల అక్రమాల నివారణ, పునరుద్దరణ వంటి చర్యలను చేపట్టి భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం కల్పించడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ, రెండు పడకల గదుల ఇళ్లు లబ్దిదారుల యొక్క ఆత్మ గౌరవానికి ప్రతీక అన్నారు. కైత్లాపూర్ లోని 2 బిహెచ్ కె ఇళ్ల మంజూరీ 144 మందికి మంజారు కాగా ప్రస్తుతం 62 మందికి కేటాయించడం జరుగుతుందని, ప్రభుత్వ మార్గనిర్దేశాల మేరకు మిగిలిన అర్హులకు దశలవారీగా కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఆర్డిఓ శ్యాంప్రకాష్, కూకట్ పల్లి ఎంఆర్ఓ స్వామి, హౌజింగ్ పిడి రమణ మూర్తి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు మెరుగైన సేవలు పర్యావరణానికి రక్షణ

## రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

వార్తా 2 లో



### రేపు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య రాజీనామా చేసే అవకాశం

బెంగళూరు గురువారం కర్ణాటక సీఎం సిద్ధరామయ్య రాజీనామా చేసే అవకాశం ఉంది. మంత్రులకు విందు ఇచ్చాక రాజీనామా చేస్తారని సమాచరం. కర్ణాటకలో డీకే శివకుమార్, జి.పరమేశ్వర్ సీఎం రేసులో ఉన్నట్లు సమాచారం. నాయకత్వ మార్పుపై నిన్న అధిష్ఠానం వద్ద చర్చలు జరిగినట్లు సమాచారం. సిద్ధరామయ్యకు రాజ్యసభ సీటు, ఆ సభలో విపక్ష నేతగా అవకాశం ఇచ్చేలా చర్చలు జరుగుతున్నాయి. సిద్ధరామయ్య కుమారుడు యతీంద్రకు డిప్యూటీ సీఎం ఇస్తారని సమాచారం. తన మద్దతుదారులతో చర్చించాక నిర్ణయం ప్రకటిస్తానని సిద్ధరామయ్య తెలిపారు.

# కేటీఆర్ కు మంత్రి పొంగులేటి సవాల్

## గ్రామాల్లో ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్లు కట్టిందేమీ లేదు



ఇంకా ఎన్నికల లోపు 2.5 సంవత్సరాలు ఉంది. మీరు (KTR) హైదరాబాద్ లో ఏవైతే ఇండ్లు కట్టాము అని చెప్పుకుంటున్నారో.. బీఆర్ఎస్ కట్టినదాని కంటే, కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ ఇండ్లు కడితేనే.. ఎక్కవ కట్టిందని ప్రజలు హర్షిస్తేనే, వచ్చే ఎన్నికల్లో నేను ఎమ్మెల్యేగా పోటీ చేస్తా. ఎక్కువ ఇండ్లు కట్టలేకపోతే నేను పోటీ చేయను

కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ లో ఎక్కువ ఇండ్లు కడితే.. ఎమ్మెల్యేగా పోటీ చేయకుండా మీరు ఆగగలుగుతారా అని కేటీఆర్ కు సవాల్ విసురుతున్నా..

# బక్రీద్ త్యాగం, దానం, మానవతా విలువలకు ప్రతీకగా నిలిచే పవిత్ర పండుగ : మహేష్ కుమార్ గౌడ్



బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగ త్యాగం, దానం, మానవతా విలువలకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అని టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

ఈ పండుగ సమాజంలో సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం మరియు శాంతి సందేశాన్ని వ్యాప్తి చేస్తుందని ఆయన అన్నారు.

మత సామరస్యానికి భారతదేశం నిలయమని, అన్ని మతాల పండుగలను పరస్పర గౌరవంతో జరుపుకోవడం మన భారతీయ సంస్కృతికి గొప్పతనమని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

బక్రీద్ పండుగ సందర్భంగా ప్రతి ఇంటా ఆనందం, ఆయురారోగ్యాలు, సుఖశాంతులు నెలకొనాలని ఆయన ఆకాంక్షించారు.

ఈద్ సందేశం మనుషుల మధ్య ప్రేమ, కరుణ, సహనాన్ని పెంపొందిస్తుందని, సమాజంలో బలహీన వర్గాలకు తోడ్పాటు అందించాలనే భావనను మరింత బలపరుస్తుందని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా, సోదరభావంతో జీవించాలని ఆకాంక్షించారు

ప్రజాబలం

28 మే 2026 గురువారం

# పొంచి ఉన్న నీటి ముప్పు

ఈ జీవికైనా సరే పీల్చేగాలి తర్వాత తాగే నీరు అత్యంత ముఖ్యం. అందువల్లే నీరు ఉన్నచోటే ఈ భూమండలం మీద సంస్కృతులు ఏర్పడ్డాయి. నగరాలు నిర్మాణమయ్యాయి. జీవజాతులు అభివృద్ధి చెందాయి. నీరు లేని చోట ఇప్పటికీ నిర్మానుష్యమైన వాతావరణం కనిపిస్తూ ఉంటుంది. అందువల్లే జలాన్ని జగతికి బలం అని పిలుస్తుంటారుఈ భూమండలంలో సముద్రాలు ఎక్కువగా ఉంటాయి. చాలా తక్కువ శాతం లో తాగునీటి వనరులు అందుబాటులో ఉంటాయి. తాగునీటిని సక్రమంగా వినియోగించుకుంటే ఇబ్బందులు ఉండవు. అలా కాకుండా ఇష్టానుసారంగా వాడితే ఇబ్బందులు ఎదురవుతుంటాయి. నీటిని విచ్చలవిడిగా వాడటం.. జల వనరులను పరిరక్షించుకోకపోవడంతో ఈ ప్రపంచంలో చాలామంది తాగునీటి కొరతను ఎదుర్కొంటున్నారు. పైగా అభివృద్ధి పేరుతో అడవులను నాశనం చేయడంవల్ల వర్షాలు అంతగా కురవడం లేదు. పైగా కాంక్రీట్ జంగిల్ పెరిగిపోవడంతో భూమిలోకి నీరు ఇంకడం పూర్తిగా తగ్గిపోతుంది. అందువల్లే నీటి కొరత తీవ్రంగా ఉంటున్నది.మనదేశంలో కూడా నీటి కొరతతో ఇబ్బంది పడే రాష్ట్రాలు చాలానే ఉన్నాయి. ఆమధ్య మహారాష్ట్రలోని లాతూర్ ప్రాంతానికి ప్రత్యేక రైలు భోగిలలో నీటిని తరలించారు. సైనికుల పహారా మధ్య నీటిని సరఫరా చేశారు. దీనినిబట్టి నీటి కొరత ఏర్పడితే జనజీవనం ఏ స్థాయిలో అవస్థ పడుతుందో ఇది కళ్లకు కట్టింది. ఇప్పుడు ఇటువంటి కష్టాలను మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్నారు. మధ్యప్రదేశ్ పూర్తిగా అటవీ రాష్ట్రం. ఇక్కడ చాలా గ్రామాలు దూరం గా ఉంటాయి. ఈ గ్రామాలలో ప్రస్తుతం తాగునీటి కష్టాలు తీవ్రంగా ఉన్నాయి.మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని కార్గోనే జిల్లాలోని భగవాన్య గ్రామపంచాయతీ పరిధిలోని సర్బాద్ అనే గ్రామంలో తాగునీటి కొరత తీవ్రంగా ఉంది. ఈ నేపథ్యంలో అక్కడ తాగునీటి కోసం ప్రజలు నరకం చూస్తున్నారు. సర్బాద్ గ్రామంలో తాగునీటి కోసం బాలికలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో వారు నీటిని సేకరిస్తున్నారు. బావిలో కనీసం తాడు కూడా లేదు. గుడ్డలను తాడుగా మార్చుకొని.. ఆ బాలికలు బావిలో నీటిని తీసుకొని పైకి ఎక్కుతున్నారు. ఏ మాత్రం పట్టు తప్పినా సరే బాలికలు గాయపడడం ఖాయం. రాజస్థాన్‌లోని పెద్ద నగరాల్లో ఒకటైన జైసల్మేర్ ప్రజలు నీటి కోసం అల్లాడుతున్నారు. గత పది రోజులుగా నగరంలో నీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గోల్డెన్ సిటీగా పేరున్న జైసల్మేర్.. ఇప్పుడు నీటి కొరతతో సతమతమవుతోంది. జైసల్మేర్ ఎడారి ప్రాంతం. ఒక పక్క ఎండలు మండిపోతున్నాయి. గరిష్ట ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదయ్యాయి. వడగాల్పుల ప్రభావం ఎక్కువగా ఉంది. ఇలాంటి సమయంలో నీటి కొరత అంటే అక్కడి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు.నల్లాల నుంచి నీటి సరఫరా ఆగిపోయి 10 రోజులవుతోంది. దీంతో ట్యాంకర్ల ద్వారా స్థానికులకు నీళ్లు సరఫరా చేస్తున్నారు. మున్సిపల్ ట్యాంకర్ల ద్వారా నాలుగైదు రోజులకు ఒకసారి మాత్రమే నీళ్లు సరఫరా చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదన్నారు. పది రోజులుగా నీళ్లు రావడం లేదని అధికారులకు చెప్పినా, రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ప్రజలు వాపోతున్నారు. నీటి కొరతపై అధికారులు స్పందిస్తూ స్థానిక కాలువకు సంబంధించిన నిర్వహణ పనుల వల్ల ప్రజలకు నీటి సరఫరాలో అవాంతరం ఏర్పడిందన్నారుప్రస్తుతం గ్రేటర్ లో1.30 కోట్ల జనాభాకు రోజుకు 813.28 ఎంజీడీల డిమాండ్ ఉండగా, ప్రస్తుతం వాటర్?బోర్డు 560 ఎంజీడీలు మాత్రమే సరఫరా చేయగలుగుతోంది. ఈ లెక్కన లోటు 253.28 ఎంజీడీలుగా ఉంది. అయితే, 2027 ఆఖరు నాటికి సిటీలో జనాభా1.57 కోట్లకు చేరుకుంటుందని, అప్పుడు నీటి డిమాండ్? 835 ఎంజీడీలు ఉండొచ్చని అధికారులు అంచనా వేశారు. అప్పటి వరకు గోదావరి 2, 3 దశలు పూర్తయితే 869 ఎంజీడీలు సమకూరుతుందని, ఇంకా 34 ఎంజీడీల మిగులు ఉంటుందంటున్నారు. 2030 నాటికి జనాభా 1.60 కోట్లకు చేరితే నీటి డిమాండ్?867.28 ఎంజీడీలకు చేరుకుంటుందని, అప్పటికీ సరఫరా సామర్థ్యం 869 ఎంజీడీలు ఉంటుందన్నారు. అయినా,1.72 ఎంజీడీల మిగులు ఉంటుందన్నారు. ఇక 2035 నాటికి జనాభా 1.73 కోట్లు.. డిమాండ్? 921.05 ఎంజీడీలు ఉంటుందని, సరఫరా సామర్థ్యం 869 ఎంజీడీలు కొనసాగుతుందని, అప్పుడు మాత్రమే 52.05 ఎంజీడీల కొరత ఉండే అవకాశం ఉందని అంచనా వేశారు. 2050 నాటికి నగర జనాభా 2.08 కోట్లకు చేరుతుందని భావిస్తుండగా నీటి డిమాండ్?రోజుకు 1,114.02 ఎంజీడీలు ఉంటుందని అంచనా వేశారు. అప్పుడు సరఫరా చేసే సామర్థ్యం మైనస్? 71 ఎంజీడీలకు పడిపోతుందని భావిస్తున్నారు. అప్పటి వరకూ ఇప్పుడు అనుకున్న అన్ని ప్రాజెక్టులు పూర్తయినా నీటి కొరత ఉంటుందని, అందుకని కొత్త వనరుల కోసం ప్రయత్నాలు చేయాల్సి ఉంటుందని అధికారులుచెబుతున్నారు. నగరం దక్కన్?ఏరియా కావడం వల్ల నీటి వనరులు తక్కువగానే ఉన్నాయి. మన దగ్గర హిమాయత్?సాగర్?, ఉస్మాన్?సాగర్? మాత్రమే ఉన్నాయి. సంగారెడ్డిలో సింగూరు, మంజీరా, నల్గొండ జిల్లాలో నాగార్జున సాగర్, ?పెద్దపల్లి జిల్లాలో ఎల్లంపల్లి ఉన్నాయి. సుదూర ప్రాంతాల నుంచి నగరానికి పైప్?లైన్? ద్వారా నీటిని తరలిస్తున్నారు. 2050 నాటికి ఊహించిన దానికన్నా జనాభా విస్ఫోటనం ఉంటే నీటి కొరతతో ఇబ్బంది తప్పకపోవచ్చని భావిస్తున్నారు. అందుకే కొత్త ప్రాజెక్టులు ఏం చేపట్టాలన్నదానిపై కసరత్తు చేస్తున్నారు.

# ప్రయాణికులకు మెరుగైన సేవలు పర్యావరణానికి రక్షణ

## రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మే 27:**పర్యావరణ హితమైన, ప్రయాణికులకు అనుకూలమైన ప్రజా రవాణా సేవలను అందించాలనే సంకల్పంతో కూకట్ పల్లి డిపో నుండి 60 ఎలక్ట్రిక్ బస్సులను ప్రయాణికులకు అందుబాటులోని తెచ్చామని రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

బుధవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ఆధ్వర్యంలో కూకట్‌పల్లి డిపోలో 60 అత్యాధునిక ఎలక్ట్రిక్ బస్సులను రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ 60 ఎలక్ట్రిక్ బస్సుల చేరికతో కూకట్‌పల్లి డిపో సమగ్ర గ్రీన్ మొబిలిటీ కేంద్రంగా రూపుదిద్దుకుంటోంది. పర్యావరణ హితమైన, ప్రయాణికులకు అనుకూలమైన ప్రజా రవాణా సేవలను అందించాలనే టీజీఎస్ఆర్టీసీ సంకల్పానికి ఇది నిదర్శనమని అన్నారు.

తెలంగాణ ప్రజలకు సురక్షితమైన, సమర్థవంతమైన, ఆర్థికపరంగా అందుబాటులో ఉండే, పర్యావరణహిత రవాణా సేవలను అందించాలనే లక్ష్యంతో టీజీఎస్ఆర్టీసీ ముందుకు సాగుతోందన్నారు.

ఎలక్ట్రిక్ బస్సుల ప్రవేశంతో కార్బన్ ఉద్గారాలు తగ్గడంతో పాటు, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు, పరిశుభ్రమైన పట్టణ రవాణా వ్యవస్థ అందుబాటులోకి రానున్నాయని మంత్రి తెలిపారు. ఆర్టిసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి ప్రతి నెల రెండవ మంగళవారం కేటాయించడం జరింగింది.

కూకట్‌పల్లి డిపో తన విశిష్ట సేవా చరిత్రతో హైదరాబాద్ నగర రవాణా వ్యవస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో బస్సులను లీజుకు ఇచ్చి వారి ఆర్థిక స్తోమత మెరుగుపరచడానికి దోహదపడుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా ఎలక్ట్రిక్ బస్సులను వినియోగించడానికి ప్రవేశపెడతామన్నారు.

ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రావు, కూకట్ పల్లి ఎంఎల్ఏ మాధవరం కృష్ణారావు, కమ్మ సంఘం అధ్యక్షులు బండిరమేష్, జిల్లా కలెక్టర్ మను చౌదరి, ఆర్టిసి ఎండి నాగిరెడ్డి, అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, హకీంపేట్ డిపో మేనేజర్ సరితదేవి తదితరులు హాజరయ్యారు.

# హుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ బ్రోచర్ విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ బ్రోచర్‌తో పాటు కళాశాల కోడ్ "సాఖజజు" పోస్టర్‌ను విడుదల చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఎంసెట్ రాసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ తరఫున అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత సాంకేతిక విద్యను అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలన ప్రభుత్వం హుస్నాబాద్‌లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీని మంజూరు చేసిందన్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం 22 ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలు, 157 ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లో 8,532 సీట్లు, ప్రైవేట్ కళాశాలల్లో 1,18,542 సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ కోడ్ "సాఖజజు" అని వెల్లడించిన మంత్రి, ఎంసెట్ రాసిన విద్యార్థులు ఈ కళాశాలను ఆప్షన్‌గా ఎంపిక చేసుకోవాలని కోరారు. ప్రైవేట్ కళాశాలలకు పోటీగా అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని తెలిపారు.

శాశ్వత భవనాల నిర్మాణ ప్రక్రియ ప్రారంభమైందని, తొలి సంవత్సరంలోనే వసతులపై ఎలాంటి అపోహలు అవసరం లేదన్నారు. ప్రస్తుతం మంచి వసతులు కలిగిన పాలిటెక్నిక్ కళాశాలలో తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు, విద్యార్థినులకు వేర్వేరు హాస్టల్ సదుపాయాలు కల్పించామని, రవాణా సమస్యలు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

హుస్నాబాద్ పట్టణంలోనే ఈ కళాశాల ఉండటం విద్యార్థులకు ఎంతో అనుకూలమని పేర్కొన్నారు. తొలి విద్యా సంవత్సరంలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (జూజు) -- 60 సీట్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ -- 60 సీట్లు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (జుజజు) -- 60 సీట్లు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ -- 60 సీట్లు, బయోటెక్నాలజీ -- 60 సీట్లు కలిపి మొత్తం 300 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

మెరిట్ ఆధారిత విద్య, డిజిటల్ లైబ్రరీ, డిజిటల్ తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, సైన్స్ ల్యాబ్‌లు, ఆధునిక వసతి సౌకర్యాలు, వర్క్‌షాప్‌లు, డ్రాయింగ్ హాల్‌లు వంటి సదుపాయాలు కళాశాలలో అందుబాటులో ఉంటాయని చెప్పారు.

హుస్నాబాద్‌లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ కోసం ప్రభుత్వం 36 ఎకరాల భూమిని కేటాయించిందని, భవనాలు మరియు హాస్టల్ నిర్మాణానికి రూ.44.12 కోట్లను మంజూరు చేసిందని వెల్లడించారు. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.

అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ప్రత్యేక కంప్యూటర్ మరియు సంబంధిత ల్యాబ్‌లు, ప్లేస్‌మెంట్స్, కెరీర్ గైడెన్స్ అవకాశాలతో ఈ కళాశాల విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తుందని మంత్రి పేర్కొన్నారు.

పేద మరియు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లకుండా తమ ప్రాంతానికే సమీపంలో బీటెక్ విద్యను అభ్యసించే అవకాశం కలగడం ఉత్తర తెలంగాణ అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. విద్యార్థులకు సైకిళ్లు, పుస్తకాలు, కాలిక్యులేటర్ల పంపిణీ కూడా చేపడతామని తెలిపారు.

బాలికలు, బాలురకు ప్రత్యేక హాస్టల్ సదుపాయాలు కల్పిస్తున్నామని, స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్‌లు, పేటెంట్స్ మరియు రీసెర్చ్‌పై అవగాహన కార్యక్రమాలు, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు, అంతర్జాతీయ సదస్సులు, నిపుణుల ఉపన్యాసాలు, క్రీడా మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు కొనసాగుతున్నాయని, తెలంగాణ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యను అభ్యసించాలని మంత్రి కోరారు.

కరీంనగర్, జనగామ, సిద్ధిపేట, హనుమకొండ ప్రాంతాలకు మధ్యలో ఉండే హుస్నాబాద్‌ను విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. హుస్నాబాద్‌లో 250 పడకల ఆసుపత్రి నిర్మాణం కొనసాగుతోందని, పీజీ మెడికల్ కాలేజీ మంజూరు అయిందని చెప్పారు.

అర్బన్ ఫారెస్ట్ పార్క్ పనులు వేగంగా జరుగుతున్నాయని, ఎల్లమ్మ ఆలయం, చెరువు సుందరీకరణ, కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయం, పొట్లపల్లి రాజేశ్వరస్వామి ఆలయాల అభివృద్ధి కూడా కొనసాగుతోందన్నారు.

హుస్నాబాద్‌ను విద్యా హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, విద్యార్థులంతా శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో చేరాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# గుమ్మడిదల లో రైతుల రాస్తారోకో

పటాన్ చెరు సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో ధర్నాకి దిగినా రైతులు,పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలంటూ గుమ్మడిదల జాతీయ రహదారిపై బైటయించి రైతులు ధర్నా చేస్తున్నారు,,సరైన సమయంలో దాన్యం కొనుగోలు చేయకపోవడంతో వర్షానికి దాన్యం తడిసిపోయిని భారీ నష్టం వాటిల్లిందంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూన్నారు,,ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పదించి ధాన్యం కొనుగోలు చేయాలంటూ రైతులు డిమాండ్ చేస్తున్నారు,,రైతులకు మద్దతుగా మున్సిపల్ చేర్మెన్ తో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు కూడా ధర్నాలో పాల్గొన్నారు. రైతులు ధర్నా చేయడంతో గుమ్మడిదలలో మెదక్ హైదరాబాద్ రహదారిపై కిలోమీటర్ మేరకు ట్రాఫిక్ స్పందించింది,

## తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్‌టీఐ సాధన కమిటీ



?హైదరాబాద్, మే 27 (2026): తెలంగాణ రాష్ట్ర నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (DGP) గా బాధ్యతలు స్వీకరించిన సి.వి. ఆనంద్ గారిని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రతినిధులు బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

?కమిటీ జాతీయ చైర్మన్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి ఆధ్వర్యంలో డీజీపీని కలిసిన ప్రతినిధి బృందం, ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం (RTI) అమలు, పోలీస్ సేవలపై పలు అంశాలను వారు డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు.

?రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్లలో సమాచార హక్కు చట్టాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని కమిటీ ప్రతినిధులు డీజీపీని కోరారు. పోలీస్ శాఖలో పారదర్శకత, బాధ్యతాయుతమైన సేవలు ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

?సమాచార హక్కు దరఖాస్తుల పరిష్కారంలో ఉన్న ఇబ్బందులను తొలగించడం.

?పోలీస్ స్టేషన్ల పరిధిలో సమాచార హక్కు చట్టంపై మరింత అవగాహన పెంపొందించడం.

?కమిటీ సభ్యుల సూచనలపై స్పందించిన డీజీపీ సి.వి. ఆనంద్, వారి విజ్ఞప్తులను సానుకూలంగా స్వీకరించారు. పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు తగిన కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

?ఈ సమావేశంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, జాతీయ కార్యదర్శి తోట శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రకాష్ పటేల్, రాష్ట్ర కార్యదర్శి అజయ్ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి అరవింద స్వామి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బోగం విష్ణు, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ గుడ్డేటి ప్రవీణ్ తదితరులు

## జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం




**రాజన్న సిరిసిల్ల జిల్లా , మే 27 (ప్రజాబలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత అధ్యక్షతన జిల్లా పి సి పి ఎన్ డి టి అడ్వైజరీ కమిటీ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించబడినది. ఈ సమావేశం ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ గర్భస్థ పూర్వపిండలింగ నిర్ధారణ నిషేధిత చట్టం ఆక్ట్ 1994 ప్రకారం ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రైవేటు ప్రభుత్వ, ఆసుపత్రులకు స్కానింగ్ సెంటర్లను తనిఖీ నిర్వహించడం జరుగుతుందని, ఈ తనిఖీలలో యాక్ట్ ప్రకారం అన్ని సర్టిఫికెట్స్ తనిఖీ నిర్వహిస్తూ రికార్డులను పరిశీలించి రిపోర్టులను సేకరించడం జరుగుతుందని, పి సి పి ఎన్ డి టి యాక్ట్ లింగ నిష్పత్తిని మెరుగుపరిచి ఆడ భూణా హత్యలను నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలియజేస్తూ, గర్భాధారణ తర్వాత పిండం యొక్క లింగ నిర్ధారణ చేయడం నిషేదితమని, ఎక్కడైనా లింగ నిర్ధారణ చేసినట్లు మా దృష్టికి వచ్చినచో స్కానింగ్ సెంటర్లను సీజ్ చేయడంతో పాటు పదివేల జరిమానా మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించబడుతుందని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజినీకాంత్, పెంటా శ్రీనివాస్, జిల్లా పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఏడుకొండలు, జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ సుచేతన లక్ష్మి, పీడియాట్రిషన్ డాక్టర్. పరమేష్, నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ చింతోజ్ భాస్కర్, పి ఓ ఎమ్ హెచ్ఎన్ డాక్టర్ నాగేంద్రబాబు, డిప్యూటీ డెమో రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## తుమ్మలపల్లి చిన్న సంఘం సమావేశంలో మండల సమైక్య అధ్యక్షురాలు, ఏపీఎం



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మే 27 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం తుమ్మలపల్లి గ్రామంలో చిన్న సంఘం సమావేశంలో మండల సమైక్య అధ్యక్షురాలు అనురాధ మర్పల్లిమండల ఏపి ఎం సమ్మయ్య, పాల్గొన్నారు చిన్న సంఘం సమావేశంలో సంఘ అభివృద్ధి గురించి జీవనోపాధి నుండి చిన్న సంఘం సభ్యురాలు అభివృద్ధి దిశలో ఎదగడానికి సూచనలు సలహాలు సమావేశంలో చర్చించడం జరిగిందని తెలిపారు చిన్న సంఘంలో బ్యాంకు నుండి మనం రుణాలు తీసుకొని మరలా తిరిగి బ్యాంకుకు డబ్బులు కడతా ఉన్నాం ఎంతకాలం తీసుకొని ఇలాగే కడుతూ ఉంటాం అనేది మేము సభ్యులం అందరం కలిసి ఆలోచించి ఒక్కో సభ్యురాలు వెయ్యి రూపాయల చొప్పున నెలకు పదివేలు పొదుపు చేయాలని 12 నెలలకు ఒక్క లక్ష ఇరవై వేలు ఇలా నాలుగు ఐదు సంవత్సరాలు గడిస్తే మన పొదుపు డబ్బులతోనే మన కుటుంబాల్లో అవసరాల నిమిత్తం మనమే మన డబ్బుల్ని వాడుకొని అవకాశాన్ని మనము నిరూపించుకోవాలి ఇదే మన గమ్యం జీవితాన వెలుగు ఉందనే నమ్మకాన్ని మనం నిజం చేద్దామని కలిసి ఉంటే కలదు సుఖం ఒక్కరు పడితే కష్టమవుతుంది పదిమంది కలిస్తే ఈజీగా అవుతుంది కాబట్టి మనమందరం కలిసి నడుద్దాం కలిసి సంతోషాన్ని పంచుకుందామని చిన్న సంగం లీడర్లు సభ్యురాలు చర్చించుకోవడం జరిగిందని తెలిపారు అదేవిధంగా ఎం సి పి ప్రిపరేషన్ చేయడం జరిగిందని తెలిపారుఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు అనురాధ గ్రామ సంఘం అధ్యక్షురాలు మండల ఏపిఎం సమ్మయ్య సిసి నాగయ్య చిన్న సంఘం సభ్యులు పాల్గొన్నట్లు తెలిపారు

## ఎంపీ అర్వింద్ ధర్మపురికి త్వరలో కీలక పదవి !

బీజేపీ ఫైర్ బ్రాండ్, నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురికి త్వరలో కీలక పదవి దక్కనుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. జూన్ నెలలో జరగబోయే కేంద్ర మంత్రివర్గ విస్తరణ, పార్టీ సంస్థాగత మార్పుల్లో అర్వింద్ పేరు రేసులో ఉంది. గతంలో రెండు సార్లు చేతిదాకా వచ్చి చేజారిన పదవి.. ఈ సారైనా దక్కుతుందా అని అనుచరులు గంపెడాశలు పెట్టుకున్నారు. బండి సంజయ్ కుటుంబ వివాదాల నేపథ్యంలో తెలంగాణ కోటాలో అర్వింద్‌కు ప్రాధాన్యత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే కేంద్ర మంత్రి పదవి కంటే తెలంగాణ బీజేపీ స్టేట్ చీఫ్ పోస్ట్ దక్కితేనే పార్టీని అధికారంలోకి తేవడం సులువని అర్వింద్ భావిస్తున్నారు. ప్రతిపక్షాలకు కౌంటర్లు ఇస్తూ నేషనల్ ఫిగర్‌గా మారిన అర్వింద్‌కు ఏ పదవి దక్కుతుందోనని రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొన్నది.

## మహిళా సంక్షేమ వారోత్సవాల సందర్భంగా ఐడీఓసీలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ నిషేధము పరిష్కారాల చట్టం







**రాజన్న సిరిసిల్ల జిల్లా,మే -27 ( ప్రజాబలం ప్రతినిధి)**మహిళలు నిర్భయంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మహిళా సంక్షేమ వారోత్సవాల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ నిషేధము పరిష్కారాల చట్టం 2013పై జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు.

జిల్లావ్యాప్తంగా ఉన్న 278 ఇంటర్నల్ కమిటీ సభ్యులను ఆహ్వానించి వారికి అంతర్గత ఫిర్యాదుల కమిటీ గురించి వివరించారు.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. పనిచేసే ప్రదేశంలో మహిళలు ఎలాంటి వివక్షకు గురికాకుండా, స్వేచ్ఛగా నిర్భయంగా పనిచేసేందుకు ఈ చట్టం సౌకర్యాలను కల్పిస్తుందని వివరించారు. ఈ చట్టంలోని నిబంధనలు ఉల్లంఘించినట్లయితే ఉద్యోగం నుంచి తొలగించడంతోపాటు జైలు శిక్షలు కూడా ఉంటాయని హెచ్చరించారు. ప్రతి యజమాని /కార్యాలయ అధిపతి మహిళలు స్వేచ్ఛగా నిర్భయంగా పని చేసే వాతావరణాన్ని కల్పించాలని, యజమాని / అధికారి ఈ బాధ్యతలో విఫలమైతే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడంతోపాటు 50 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పని ప్రదేశం అంటే కార్యాలయంతో పాటు విధి నిర్వహణలో భాగంగా చేసే ప్రయాణాలు, సందర్శనలు, ఫీల్డ్ ట్రిప్పులు, కార్యాలయంతో సంబంధం ఉన్న ప్రతి చోటను పని ప్రదేశం కిందికి వస్తాయని వివరించారు. అలాగే ఉద్యోగి అంటే రెగ్యులర్, కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్, డైలీ వేజ్, ప్రొబేషనర్, అప్రెంటిస్, సేల్స్ మెన్ ఎగ్జిక్యూటివ్, మేనేజర్, వర్కర్ ఇలా ఏ పేరుతో పిలిచినా కార్యాలయంలో పని చేసే ప్రతి ఉద్యోగికి ఈ చట్టం వర్తిస్తుందని అధికారులు వెల్లడించారు.

ఇంటర్నల్ కమిటీని ప్రతి 10 మంది కంటే ఎక్కువగా ఉన్న కార్యాలయంలో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, పది మంది కంటే తక్కువ ఉన్న లేదా సీనియర్ ఉమెన్ ఆఫీసర్ లేకపోయినా ఆ ప్రాంతంలోని మరొక అధికారికే అప్పగించడం లేదా ఆ శాఖలోని మరో ప్రాంతంలో ఉన్న అధికారికి అప్పగించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఇంటర్నల్ కమిటీలో సీనియర్ మహిళతోపాటు ఇద్దరూ ఉద్యోగులు మహిళల కోసం కృషి చేసేవారు అలాగే మరొక స్వచ్ఛంద సేవా సంస్థ లేదా ఉద్యోగ సంఘాల నుంచి ఉంటారని పేర్కొన్నారు.

వీరందరూ మహిళలపై వచ్చే ఫిర్యాదులను పరిశీలించి వారికి న్యాయం చేయడానికి కృషి చేస్తారని వివరించారు. అలాగే 10 మంది కంటే తక్కువ ఉద్యోగులు ఉన్న కార్యాలయాల ఉద్యోగులకు, డొమెస్టిక్ ఎంప్లాయిస్ కి లోకల్ లెవెల్ కంప్లైంట్ కమిటీ అనేది జిల్లాస్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

అలాగే ప్రభుత్వం ప్రస్తుతం ఆన్లైన్ ద్వారా షి బాక్స్ పోర్టల్ కూడా అందుబాటులోకి తీసుకువచ్చిందని, ఆన్లైన్ ద్వారా కూడా మహిళలు వారి ఫిర్యాదులను చేయవచ్చని తెలిపారు. అలాగే ఆమె ఎదుర్కొన్న ఇబ్బందులకు పరిహారం కూడా చెల్లించమని ఆదేశించడం జరుగుతుందని, క్రిమినల్ చర్యలకు పోలీసు వారికి సిఫారసు చేయడం కూడా జరుగుతుందని తెలిపారు. అలాగే జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జి ఒక పిజికల్ షి బాక్స్ ని కూడా ఏర్పాటు చేయాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజంకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా షి బాక్స్ లో ఎవరైనా కూడా ఫిర్యాదులు చేయవచ్చని నిర్ణీత కాల వ్యవధిలో వాటిని పరిశీలించి పరిష్కారానికి తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అలాగే చట్టాన్ని దుర్వినియోగం చేసే వారి పట్ల తప్పుడు ఫిర్యాదులు చేసే వారికి కూడా చర్యలు తప్పవని హెచ్చరించారు.

కార్యక్రమంలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ కేంద్రం శిక్షకులు ప్రభాకర్, జిల్లా లోకల్ లెవెల్ కమిటీ సభ్యులు అఫ్జల్ బేగం,జ్యోతి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి, సిడిపివోలు సౌందర్య, ఉమారాణి , సుచరిత, డీ హబ్ కోఆర్డినేటర్ రోజా, డిసిపిఓ కవిత, సఖీ అడ్మిన్ మమత, జిల్లా అధికారులు బిసి సంక్షేమ అధికారి సౌజన్య, జీఎం ఇండస్ట్రీస్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 15 నుంచి ఏపీలో సర్

విజయవాడ, మే 27 రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4.16 కోట్ల మంది ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి భారీ యంత్రాంగాన్ని రంగంలోకి దించుతున్నారు. మొత్తం 46,397 మంది బూత్ స్థాయి అధికారులు జూన్ 15 నుంచి జూలై 14 వరకు నేరుగా ఓటర్ల ఇళ్ల వద్దకే వచ్చి సర్వే నిర్వహిస్తారు

ఈ ఎన్యుమరేషన్ ప్రక్రియలో రాజకీయ పార్టీల తరఫున నియమించిన 68,868 మంది బూత్ స్థాయి ఏజెంట్లు (ఃఒంబ) కూడా బీఎల్‌వోలకు సహాయకరంగా వ్యవహరిస్తారు. నకిలీ ఓట్ల తొలగింపు, మరణించిన వారి పేర్లను తొలగించడం, కొత్త ఓటర్ల చేరికను పారదర్శకంగా చేపట్టడమే ఈ సర్వే ముఖ్య ఉద్దేశం.

ఓటర్ల జాబితా సవరణ - ముఖ్యమైన తేదీలు:

జూన్ 6 నుంచి జూన్ 14 వరకు : ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లు, అధికారులకు శిక్షణ అవసరమైన ఫారాల ప్రింటింగ్ ప్రక్రియ జరుగుతుంది.

జూన్ 15 నుండి జూలై 14 వరకు : బీఎల్‌వోల ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే జరుగుతుంది. ఇదే సమయంలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను కూడా జూలై 14 లోగా పూర్తి చేస్తారు.

జూలై 2 1: సేకరించిన ప్రాథమిక వివరాల ఆధారంగా ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రచురిస్తారు.

జూలై 21 నుండి ఆగస్టు 20 వరకు: ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు తెలపడానికి, కొత్తగా ఓటు హక్కు కోసం క్లెయిమ్‌లు దాఖలు చేయడానికి ఓటర్లకు అవకాశం కల్పిస్తారు.

జూలై 21 నుండి సెప్టెంబరు 18 వరకు : వచ్చిన క్లెయిమ్‌లు, నోటీసులు మరియు అభ్యంతరాలన్నింటినీ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తారు.

సెప్టెంబరు 22 : అన్ని సవరణలు పూర్తి చేసిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తుది ఓటర్ల జాబితానుఅధికారికంగా విడుదల చేస్తారు.

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అనేది ఓటర్లు, రాజకీయ పార్టీలు, ఎన్నికల అధికారులు అందరూ భాగస్వాములు కావాల్సిన ఒక కీలకమైన ప్రక్రియ అని సీఈవో వివేక్ యాదవ్ పేర్కొన్నారు. ఈ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా మరియు లోపాలు లేకుండా జరగాలనేదే ఎన్నికల సంఘం లక్ష్యమని ఆయన వివరించారు. రాష్ట్రంలోని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో తమ బూత్ స్థాయి ఏజెంట్లను (ఃఒంబ) తప్పనిసరిగా నియమించాలని?. ఎన్నికల సిబ్బందికి పూర్తి స్థాయిలో సహకరించి ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వివేక్ యాదవ్ కోరారు.

# 101 సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమిపై అక్రమ నిర్మాణం -- వెంటనే చర్యలు తీసుకోవాలి



**మియాపూర్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్)** మే 27 మియాపూర్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్‌కు ఆనుకుని, రాగులకుంట చెరువు పైభాగంలో ఉన్న 101 సర్వే నంబర్‌లో కొందరు వ్యక్తులు అక్రమంగా ఆరు అంతస్తుల భవన నిర్మాణం చేపడు తున్నారని ఎం సిపిఐయు సహాయ కార్యదర్శి పల్లె మురళి ఆరోపించారు.

సంబంధిత భూమికి చట్టబద్ధమైన యాజమాన్య పత్రాలు లేవని, వారు నకిలీ డాక్యుమెంట్లు చూపించి అను మతులు పొందినట్లు ఆరోపించారు. అదేవిధంగా, దీప్తి శ్రీ నగర్ ఆమోదిత లేఔట్‌లో ఆ స్థలం ప్రభుత్వ భూమిగా స్పష్టంగా పేర్కొనబడిందని, దీనికి సంబంధించిన లేఔట్ కాపీలను అధికారులకు సమర్పించినట్లు తెలిపారు.ప్రభుత్వ భూములను ఆక్రమించి అనధికార నిర్మాణాలు చేపట్టడం వల్ల ప్రజా ఆస్తులు, చెరువు పరిసరాలు మరియు ప్రజా ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో జిహెచ్ఎంసి మియాపూర్ సర్కిల్–48 డిప్యూటీ కమిషనర్ శ్రీమతి శేషి రేఖకి, ఏసిపి టౌన్ ప్లానింగ్ శ్రీమతి రాణికి ఫిర్యాదు అందజేసినట్లు తెలిపారు.అలాగే శేరి లింగంపల్లి డిప్యూటీ తాసిల్దార్ మహి పాల్ రెడ్డిని కలిసి సమస్యను వివరిం చడం జరిగిందని తెలిపారు. సంబంధిత భూమిపై జరుగుతున్న అక్రమ నిర్మాణాలు, నకిలీ పత్రాల ఆధారంగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నా లపై పూర్తి వివరాలు తెలియజేయగా, ఆయన సానుకూలంగా స్పందించి తక్షణమే స్థల పరిశీలన నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు తెలిపారు.

అధికారులు వెంటనే స్థల పరిశీలన నిర్వహించి:

- అక్రమ నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని,
- అనధికార భవనాన్ని కూల్చివేసి ప్రభుత్వ భూమిని రక్షించాలని,
- బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఫిర్యాదు ప్రతులను హైడ్రా కమిషనర్, రాజేంద్రనగర్ ఆర్డీవో, శేరిలింగంపల్లి ఎమ్మార్వో శేరిలింగంపల్లి జోన్ కమి షనర్, సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు కూడా పంపినట్లు తెలిపారు.

# అబిడ్స్ పోలీస్ స్టేషన్‌లో బాల్క సుమన్‌పై ఫిర్యాదు



**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:**బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ చేసిన రెచ్చగొట్టే, హింసను ప్రేరేపించే వ్యాఖ్యలపై బుధవారంనాడు అబిడ్స్ పోలీస్ స్టేషన్‌లో ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మోత రోహిత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ప్రజలను రెచ్చగొట్టి చట్టవిరుద్ధ చర్యలకు ప్రేరేపిస్తున్న బాల్క సుమన్‌పై వెంటనే కేసు నమోదు చేసి, తక్షణమే అరెస్ట్ చేయాలని అబిడ్స్ పోలీసులను కోరారు.ఈ కార్యక్రమం లో మోత రోహిత్ ముధిరాజ్ డి సి సి అధ్యాక్షులు ఖైరతాబాద్ జిల్లా (హైదరాబాద్ సెంట్రల్ ) ఏఐసీసీ ఓబీసీ కో ఆర్డినేటర్ నిర్మల్‌కూమార్ యాదవ్,చంద్రమోహన్ యాదవ్,శ్రీకాంత్ యాదవ్ , అశోక్ ,షామొహమ్మద్ ఆరీఫ్,రాంబాబుగౌడ్ ,నరేష్ కుమార్ ,సంతోష్ కుమార్ గుప్తా ,కన్నయ్య , పండిత్ ,దాసరి రాజ్ కుమార్ జాంబాగ్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముంద్రై శ్రీనివాస్ డి సి సి కార్యదర్శి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఏడుపాయల వన దుర్గా భవాని అమ్మవారిని దర్శించుకున్న మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ దంపతులు



**మెదక్ జిల్లా, పాపన్నపేట మండలం, నాగ్సాన్ పల్లి:** ఈ రోజు మెదక్ జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వన దుర్గా భవాని దేవస్థానాన్ని మెదక్ శాసనసభ్యులు డా. మైనంపల్లి రోహిత్ తమ సతీమణితో కలిసి దర్శించుకున్నారు.

ఆలయంలో అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందించారు.

ఈ సందర్భంగా డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ, “ఏడుపాయల అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను. దేవస్థాన అభివృద్ధికి, భక్తుల సౌకర్యాలకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తాం” అని తెలిపారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మరియు మండల అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్స్ దేవస్థాన కార్యనిర్వహణాధికారి, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# రైతాంగం ఆందోళన చెందొద్దు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

**. చివరి గింజ వరకు కొనుగోలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**. పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష**




**రాజన్న సిరిసిల్ల జిల్లా, మే –27 ( ప్రజాబలం ప్రతినిధి)**రైతులు ఆందోళన చెందవద్దని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు.

ధాన్యం కొనుగోళ్లు, తరలింపు ఇతర అంశాలపై హైదరాబాద్ నుంచి పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం రాత్రి సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి హాజరయ్యారు.



రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. తడిసిన ధాన్యాన్ని తప్ప కుండా కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన తడిసిన ధాన్యాన్ని సత్వరమే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తున్నామన్నారు. అకాల వర్షాలకు తడిసిన 9,214 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటికే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించినట్లు వెల్లడించారు.

మాది రైతు పక్షపాత ప్రభుత్వం అని, చివరి గింజ వరకు కొనుగోలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రికార్డ్ స్థాయిలో అదీ రబీ సీజన్ లో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ఉపక్రమించిందని తెలిపారు. ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు 66.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం చేరగా .. అందులో 57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇప్పటివరకు 10,097 కోట్ల రూపాయలను చెల్లించినట్లు వెల్లడించారు. దీనివల్ల 8.15 లక్షల మంది రైతులకు లబ్ది చెకురుందని ఆయన పేర్కొన్నారు. కొనుగోలులో తెలంగాణా రాష్ట్రం సరికొత్త రికార్డ్ సృష్టించిందన్నారు.

ఇసుక సరఫరా చేసే లారీలను ధాన్యం కొనుగోలు కేంద్రాలకు మళ్లించి సత్వరమే ధాన్యాన్ని మిల్లులకు రవాణ చేసేందుకు వినియోగించాలని సూచించారు

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ రైతాంగానికి ఎక్కడ ఆటంకాలు ఏర్పడ కుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:**భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతిని పురస్కరించుకొని అబిడ్స్ చౌరస్తా వద్ద నెహ్రూ విగ్రహానికి సికింద్రబాద్ జిల్లా అధ్యక్షుడు దీపక్ జాన్ మోత రోహిత్ ముధిరాజ్ డి సి సి అధ్యాక్షులు ఖైరతాబాద్ జిల్లా (హైదరాబాద్ సెంట్రల్ ) ఏఐసీసీ ఓబీసీ కో ఆర్డినేటర్ నిర్మల్‌కూమార్ యాదవ్,చంద్రమోహన్ యాదవ్,శ్రీకాంత్ యాదవ్ , అశోక్ ,షామొహమ్మద్ ఆరీఫ్,రాంబాబుగౌడ్ ,నరేష్ కుమార్ ,సంతోష్ కుమార్ గుప్తా ,కన్నయ్య , పండిత్ ,దాసరి రాజ్ కుమార్ జాంబాగ్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముంద్రై శ్రీనివాస్ డి సి సి కార్యదర్శి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులతో కలిసి నివాళులు అర్పించడం జరిగింది.

# బాలినేని కోసం రంగంలోకి పవన్



ఒంగోలు, మే 27, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీవ్ర నిర్ణయాలు దిశగా అడుగులు వేస్తున్నారు. ముఖ్యంగా కొత్తవారి చేరికలతో పార్టీని మరింత బలోపేతం చేయాలని చూస్తున్నారు. అయితే ఈ చేరికల విషయంలో జనసేన నేతలు అనుసరిస్తున్న వైఖరిపై పవన్ ఆగ్రహంగా ఉన్నారు. పార్టీని అభివృద్ధి చేయాలంటే చేరికలను ప్రోత్సహించాల్సిందేనని తేల్చి చెప్పారు. అయితే ఇటీవల కొన్ని జిల్లాల్లో పార్టీ క్రమశిక్షణ కట్టు దాటుతోంది. దీంతో పవన్ కళ్యాణ్ నిర్ణయాలు దిశగా అడుగులు వేస్తున్నారు ఆ జిల్లాలపై. అందులో భాగంగా ప్రకాశం జిల్లా పార్టీ కార్యవర్గాన్ని రద్దు చేశారు. అక్కడ పార్టీ నేతలు అనుసరిస్తున్న తీరును తప్పు పట్టారు. ఒక నేతపై సస్పెన్షన్ వేటు కూడా వేశారు. పార్టీలో ఉంటే ఉండండి లేకపోతే వెళ్లిపోండి అంటూ తేల్చి చెప్పడం విశేషం. ఇటీవల జరిగిన పరిణామాలతోనే పవన్ సీరియస్ గా స్పందించినట్లు తెలుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి జనసేనలో చేరారు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి. ఆయన సీనియర్ మోస్ట్ లీడర్ కూడా. కానీ ఆయన రాకను ప్రకాశం జిల్లా నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. చివరకు అధినేత పవన్ కళ్యాణ్ చెప్పిన వారి వైఖరి మారడం లేదు. దీంతో అధినేత తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. క్రమంలోనే నిన్న జరిగిన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ప్రకాశం జిల్లా నేతలను ప్రత్యేకంగా పిలిపించుకున్నారు. అయితే ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రియాజ్ ఈ సమావేశానికి హాజరు కాలేదు. ఆయన మాజీ మంత్రి బాలినేని రాకను వ్యతిరేకిస్తున్నారు. ఇటీవల బాలినేనికి జనసేన డీలిమిటేషన్ కమిటీ లో చోటు ఇచ్చారు. అధినేత ఆదేశాల మేరకు రాయలసీమతో పాటు ఒంగోలు, నెల్లూరు జిల్లా నేతలతో సమావేశం అయ్యారు బాలినేని. అక్కడ ఓ నేత బాహాటంగానే విమర్శలు చేశారు బాలినేని పై. దీనిపై తాజాగా స్పందించిన పవన్ సదరు నేతపై వేటు వేశారు. అంతటితో ఆగకుండా ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన కార్యవర్గాన్ని రద్దు చేశారు. నియోజకవర్గ ఇన్చార్జి లతోపాటు వివిధ విభాగాల ప్రతినిధులను సైతం పదవుల నుంచి తొలగించారు. కొత్త కమిటీలను ఏర్పాటు చేయడం ద్వారా మాజీ మంత్రి బాలినేనికి కీలక బాధ్యతలు కట్టబెట్టనున్నట్లు సంకేతాలు పంపారు.ఇటీవల బాలినేని విషయంలో వైఖరి మారుతోంది పవన్ కళ్యాణ్ కు. మొన్ననే ఆయన సీఎం చంద్రబాబును సైతం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బాలినేని రాకను టిడిపి ఎమ్మెల్యే వ్యతిరేకిస్తున్నారు. అదే సమయంలో జనసేన క్యాడర్ సైతం వ్యతిరేకిస్తోంది. ఒంగోలు కార్పొరేషన్ నుంచి 26 మంది కార్పొరేటర్ లను జనసేనలో చేర్పించారు బాలినేని. అయినా సరే జిల్లా అధ్యక్షుడిగా ఉన్న రియాజ్ సరైన గుర్తింపు ఇవ్వడం లేదు. వాస్తవానికి బాలినేని వైసీపీ నుంచి రావడంతో ఆయనపై అనుమానపు చూపులు ఉండేవి. పని జిల్లా జనసేన నేతలు వైఖరి చూస్తుంటే వారి వెనుక వైసిపి ఉన్నట్టు అర్థం అవుతుంది. కేవలం బాలినేని అడ్డుకోవాలని రీతిలో వైసిపి నాయకత్వం స్థానిక జనసేన నేతలతో ఇలా వ్యవహరిస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి. పవన్ కళ్యాణ్ వరకు వెళ్లడంతో ఆయన కమిటీలన్నింటినీ రద్దు చేశారు. ఇకనుంచి బాలినేనికి జిల్లా బాధ్యతలు కట్టబెట్టే అవకాశం ఉంది. టిడిపి పరంగా కూడా బాలినేనిపై ఇకనుంచి అభ్యంతరాలు రాకపోవచ్చు. ఎందుకంటే బాలినేని ఒంగోలు విడిచి దర్శి వైపు అడుగులు వేస్తున్నట్లు ప్రచారంలో ఉంది. మొత్తానికైతే పరిస్థితులు చూస్తుంటే మాజీ మంత్రి బాలినేనికి అనుకూలంగా ఉన్నట్లు కనిపిస్తున్నాయి. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# కమర్షియల్ రియల్ ఎస్టేట్ లో కింగ్...

## మన భాగ్యనగరం

హైదరాబాద్, మే 27 ప్రపంచవ్యాప్తంగా ఇబ్బందికరమైన వాతావరణం ఉంది. కార్పొరేట్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు వెనకాడుతున్నాయి. ఉన్న ఉద్యోగులను సైతం తొలగిస్తున్నాయి. సాధ్యమైనంతవరకు మెరుగైన టెక్నాలజీతో.. తక్కువ మ్యాన్ పవర్ తో పనులు చేయించుకుంటున్నాయి. దీంతో కంపెనీల పెట్టుబడులు చాలా వరకు తగ్గిపోయాయి. కార్పొరేట్ ఆఫీస్ లీజు కూడా నేల చూపులు చూస్తోంది. ఇలాంటి సమయంలో ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోంది హైదరాబాద్.కమర్షియల్ రియల్ ఎస్టేట్లో హైదరాబాద్ కింగ్ లాగా దూసుకుపోతోంది. ముఖ్యంగా గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు హైదరాబాద్ నగరంలో విస్తృతంగా ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో కార్యాలయాల స్థలాల లీజింగ్ విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా లక్ష నుంచి పదిలక్షల విస్తీర్ణం వరకు విస్తీర్ణం ఉన్న కార్యాలయాలలో ఆయా సంస్థలు తమ పనులు మొదలుపెడుతున్నాయి. భారీ ధరకు ఒప్పందాలు చేసుకుంటున్నాయి. ప్రస్తుత ఏడాది తొలి త్రైమాసికంలో హైదరాబాద్ నగరంలో 69% అభివృద్ధి నమోదయింది. గతంలో ఇది 40 శాతం వరకు ఉండేది. గత ఏడాది ఇదే సమయానికి 26 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణానికి లీజింగ్ జరిగింది.ఈ సంవత్సరం ఈ సమయానికి 44 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణానికి అది పెరిగింది. అదే కాదు గడిచిన మూడు నెలల్లో ఏకంగా 59 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్యాలయాల లావాదేవీలు జరిగాయి. ఇందులో భారీ కార్యాలయాల స్థలాల వాటా 75% గా ఉంది. ఇందులో 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణం ఉన్న కార్యాలయాల వాటా 8 శాతం ఉంది. ఐదు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ కంపెనీలు తమ కార్యాలయాలను ఏర్పాటు చేశాయి. మిడిల్ రేంజ్ లో కార్యాలయాల స్థలాలు 50వేల నుంచి లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేశాయి. వీటి వాటా ఏకంగా 17 శాతం ఉంది. ఇక 10 లక్షల చదరపు అడుగుల లీజింగ్ భాగంలో కూడా ఒప్పందం కుదిరింది. దీని వాటా కూడా రెండు నుంచి మూడు శాతం వరకు ఉండే అవకాశం ఉంది.ఇటీవల ఉబర్ కంపెనీ గ్లోబల్ క్యాబబులిటీ సెంటర్ విస్తరణ కోసం హైదరాబాద్ ఐటి కారిడార్ పరిధిలోని మీనాక్షి ఎకో పార్కులో ఏకంగా 9.1 లక్షల చదరపు అడుగుల కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది. జనవరిలో వీరుని లీజుకు తీసుకుంది. దాదాపు మొత్తం 10 అంతస్తులో ఈ సంస్థ కార్యాలయాన్ని నిర్వహిస్తోంది. ప్రతి నెల దీనికి 5.86 కోట్ల అద్దె చెల్లిస్తోంది. చదరపు అడుగుకు 65 రూపాయల అద్దె చెల్లిస్తున్నట్టు సమాచారం. ప్రతి మూడు సంవత్సరాలకు 15% పెరుగుతుంది. పది సంవత్సరాలపాటు లీజు ఒప్పందం ఉంటుంది. మొత్తంగా 10 సంవత్సరాల వరకు చెల్లించే ఏకంగా 839 కోట్ల వరకు ఉంటుంది..హైదరాబాద్ నగరంలో ఇటీవల కాలంలో జరిగిన అతిపెద్ద లీజింగ్ ఒప్పందంలో ఇది ఒకటి. హైదరాబాద్ నగరంలో స్థలాలు విస్తీర్ణంగా ఉండడం.. ఎటువంటి ఇబ్బందులు లేకుండా కార్యకలాపాలు సాగించే అవకాశం ఉండడం.. ఐటీ రంగం.. ఫార్మా రంగం అద్భుతంగా ఉండడంతో ఫైనాన్స్.. మొబిలిటీ వంటి రంగాలలో దిగ్గజాలుగా ఉన్న సంస్థలు హైదరాబాద్ నగరం వైపు దృష్టిసారిస్తున్నాయి. బెంగళూరు, ముంబై, చెన్నై వంటి నగరాలతో పోలిస్తే హైదరాబాదులో అద్దె తక్కువగా ఉంది. అందువల్లే కంపెనీలు ఇక్కడికి వస్తున్నాయి.

# స్టాక్ మార్కెట్లో ఏఐ కంపెనీలు

ముంబై, మే 27, (న్యూస్ పల్స్) ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సృష్టిస్తున్న ప్రకంపనలు గ్లోబల్ స్టాక్ మార్కెట్ ముఖచిత్రాన్నే మార్చేస్తున్నాయి. దలాల్ స్ట్రీట్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద స్టాక్ మార్కెట్‌గా సగర్వంగా వెలుగొందుతున్న భారత్‌ను.. ఒక చిన్న దేశమైన తైవాన్ వెనక్కి నెట్టేసింది. ఈ ఊహించని దెబ్బతో అమెరికా, చైనా, జపాన్, హాంకాంగ్‌ల తర్వాత ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఈక్విటీ మార్కెట్‌గా తైవాన్ అవతరించి సంచలనం సృష్టించింది.తాజా అంచనాల ప్రకారం తైవాన్ స్టాక్ మార్కెట్ విలువ 4.95 ట్రిలియన్ డాలర్లకు చేరుకోగా, భారత మార్కెట్ విలువ 4.92 ట్రిలియన్ డాలర్ల వద్ద నిలిచి ఆరో స్థానానికి పడిపోయింది. తైవాన్ మనల్ని ఇలా ఒక్కసారిగా దాటేయడం వెనుక ఉన్న అసలు బలం.. 'ఏఐ' . కృత్రిమ మేధకు అవసరమైన అత్యాధునిక హార్డ్‌వేర్, చిప్‌లను తయారు చేయడంలో ప్రపంచంలోనే రారాజుగా ఉన్న 'తైవాన్ సెమికండక్టర్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ' ఈ అద్భుతాన్ని సుసాధ్యం చేసింది. ఒక్క టీఎస్ఎంసీ షేర్ల దూకుడుకే మార్కెట్ లెక్కలు మారిపోయాయి. ఈ ఏడాది ఆరంభం నుంచి ఆ కంపెనీ షేర్లు ఏకంగా 49 శాతం లాభాలను కురిపించాయి. తైవాన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీలో ఏకంగా 42 శాతం వాటా ఈ ఒక్క కంపెనీదే కావడం విశేషం. దీనికి తోడు దేశీయ ఫండ్స్ పెట్టుబడి పరిమితులను తైవాన్ ప్రభుత్వం సడలించడం కూడా అక్కడి మార్కెట్ బూమ్‌కు కలిసొచ్చింది.ప్రపంచమంతా ఏఐ జపంతో పరుగులు పెడుతుంటే, భారత్‌లో ఆ రంగంలో ప్రత్యక్షంగా సత్తా చాటే బలమైన టెక్ కంపెనీలు (డైరెక్ట్ ఏఐ ప్లేయర్స్) స్టాక్ మార్కెట్లో లేకపోవడం మనకు పెద్ద మైనస్‌గా మారింది. దీనికి తోడు అంతర్జాతీయంగా పెరుగుతున్న ముడి చమురు ధరలు, మందగించిన కార్పొరేట్ కంపెనీల ఆదాయాలు వంటి కారణాలతో దేశీయ స్టాక్ మార్కెట్ గత కొంతకాలంగా తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. ఈ ప్రతికూల పవనాలే మన మార్కెట్ వృద్ధిని నెమ్మదించేలా చేశాయి.స్టాక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ (విలువ) పరంగా తైవాన్ మనకంటే ఒక అడుగు ముందుకు వేసినప్పటికీ.. ఇక్కడ గమనించాల్సిన మరో కీలక వాస్తవం ఉంది. వాస్తవ ఆర్థిక సామర్థ్యం, స్థూల దేశీయోత్పత్తి లెక్కల్లో చూసుకుంటే మాత్రం తైవాన్ కంటే భారతదేశమే ఎంతో పటిష్టంగా, మెరుగైన స్థానంలో ఉందని ఆర్థిక నిపుణులు భరోసా ఇస్తున్నారు. తాత్కాలికంగా ఈక్విటీ మార్కెట్ విలువలో మార్పులు జరిగినా, భారత ఆర్థిక పునాదులు బలంగానే ఉన్నాయని, దీర్ఘకాలంలో మన వృద్ధిని ఎవరూ ఆపలేరని స్పష్టం చేస్తున్నారు.

# నిమ్మధర ఢమాల్...

ఏలూరు, మే 27, అన్నదాతలతో ఇటు వ్యవస్థ మాత్రమే కాక ప్రకృతి కూడా ఆడుకుంటోంది. సకాలంలో వర్షాలు కురవవు.. పంట చేతికి వచ్చే ముందు అకాల వర్షాలు కురిసి నీటిపాలవుతుంది. అలానే పండిన పంటకు ఈ రోజు ఉన్న ధర రేపు ఉండదు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లోని నిమ్మ రైతులు ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారు. గత నెల ఇదే సమయానికి 50 కేజీల నిమ్మ బస్తా ధర రూ. 8,500 ఉండగా, ఈరోజు అది రూ. 3,500కు పడిపోయింది. నెల రోజుల వ్యవధిలోనే ఇంత దారుణంగా ధర పడిపోవడంతో అన్నదాతల బాధ వర్ణనాతీతం.వేసవి కాలంలో నిమ్మకాయలకు రేటు ఎక్కువగా ఉంటుంది. ఒక్కో సందర్భంలో ఒక్కో నిమ్మకాయ రూ. 10 పలుకుతుంది. కానీ, ఇదే రైతు దగ్గరికి వస్తే ఈ ధర అస్సలు కనిపించదు. ఇప్పుడు ఏపీ నిమ్మ రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. నిమ్మ ధరలు హఠాత్తుగా పడిపోవడంతో.. అన్నదాతలు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏప్రిల్ నెలలో 50 కేజీల బస్తా రూ. 8,500 ఉండగా.. ప్రస్తుతం అదే బస్తా రూ. 3,500కు ఒక్కసారిగా పడిపోయింది. ఇటీవల వరకు ఆశాజనకంగా ఉన్న ధరలు ఇలా పడిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారుఏపీలోని ఏలూరు నిమ్మకాయల మార్కెట్ నుంచి ముంబై, మద్రాసు, కర్ణాటక, బెంగళూరు వంటి ఇతర ప్రాంతాలకు భారీ స్థాయిలో నిమ్మకాయలను ఎగుమతి చేసేవారు. అయితే ప్రస్తుతం దిగుబడి తక్కువగా ఉండటంతో.. ఇప్పుడు ఏలూరు మార్కెట్ యార్డుకు ప్రతి రోజు కేవలం 20-30 లారీలు మాత్రమే వస్తున్నాయి. ఏలూరు జిల్లాలోని అనేక ప్రాంతాల్లో రైతులు నిమ్మతోటలను సాగు చేస్తున్నారు. అయితే గత కొన్ని రోజులుగా ఇతర రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా ఎగుమతులు లేక నిమ్మ రైతులు తీవ్రంగా నష్టపోయారు.పైగా పోయిన నెల నుంచి వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులు, అకస్మాత్తు వర్షాల కారణంగా నిమ్మకు మంచి రేటు ఉన్నప్పటికీ దిగుబడి బాగా తగ్గింది. మొన్నటి వరకు కేజీ నిమ్మ ధర రూ. 170 వరకు పలగ్గా.. ఇప్పుడు రూ. 70కి పడిపోయింది. దీంతో నిమ్మ సాగు చేస్తున్న రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రేడ్ వన్ రకం కేజీ నిమ్మ ధర రూ. 70 పలుకుతోంది. ఉత్తర భారతదేశంలో వర్షాలు కురవడంతో ఆ ప్రభావం నిమ్మ ఎగుమతులపై పడింది. ఆకస్మాత్తుగా నిమ్మ ధర ఇంత పెద్ద మొత్తంలో తగ్గిపోవడంతో నష్టాలు మూటగట్టుకోవాల్సి వస్తోందని రైతులు గగ్గోలు పెడుతున్నారు. ధరలు మరింత తగ్గిపోయే పరిస్థితి ఉందని, పెట్టుబడి ఖర్చులు కూడా రాని పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# మేడ్చల్ జిల్లాలో ఏసీబీ దాడులు కలకలం


**శామీర్పేట తహసీల్దార్ కార్యాలయంలో సోదాలు**

**మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్**

**30 ఎకరాల భూ కన్వర్షన్ వ్యవహారంపై విచారణ**

మేడ్చల్ జిల్లా:మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని శామీర్పేట తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. రంగారెడ్డి ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ నేతృత్వంలో ఈ తనిఖీలు చేపట్టినట్లు సమాచారం.అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.. శామీర్పేట మండలం ఆలియాబాద్ ప్రాంతంలో సుమారు 30 ఎకరాల భూమి కన్వర్షన్కు సంబంధించి రైతు కన్సల్టెంట్ నుంచి భారీ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేసినట్లు వచ్చిన ఫిర్యాదుల మేరకు విచారణ చేపట్టినట్లు వెల్లడించారు.ఎకరానికి రూ.1 లక్ష చొప్పున మొత్తం రూ.30 లక్షలు డిమాండ్ చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని తెలిపారు. ఈ వ్యవహారంలో తహసీల్దార్ డ్రైవర్ ద్వారా రూ.2





లక్షలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.కార్యాలయంలోని కీలక పత్రాలు, భూ అనుమతులకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నామని, ఎమ్మార్వో సుచరితతో పాటు ఆర్ డి ఓ కీసర రాజేష్ పలువురు సిబ్బందిని విచారిస్తున్నామని తెలిపారు. పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, 2024లో కూడా శామీర్పేట తహసీల్దార్ కార్యాలయంలో పనిచేసిన ఎమ్మార్వో సత్యనారాయణ రూ.2 లక్షల లంచం కేసులో డ్రైవర్తో కలిసి ఏసీబీకి చిక్కిన ఘటన అప్పట్లో సంచలనం సృష్టించింది. తాజాగా మరోసారి అదే కార్యాలయంలో ఏసీబీ దాడులు జరగడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

# కాంగ్రెస్, ఎస్పీ

## పొత్తు సాధ్యమేనా

లక్నో, మే 27, (న్యూస్ పల్స్) యూపీలో తిరిగి అధికారాన్ని చేపట్టాలని సమాజ్ వాదీ పార్టీ ఎత్తుగడలు వేస్తోంది. వరుసగా మూడు సార్లు బీజేపీ యూపీని పాలిస్తోంది. మాయావతి సారథ్యంలోని బీఎస్పీ అంత బలంగా లేదు. దీంతో ఆ ప్లేస్ ని భర్తీ చేయాలని అఖిలేష్ యాదవ్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.2024 లో బీజేపీని నిలువరించడానికి ఏ ఫార్ములా అయితే ఫాలో అయ్యారో.. 2027 అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ అదే ఫార్ములతో వెళ్లాలని నిర్ణయించారు.కాంగ్రెస్ తో పొత్తును కొనసాగించడానికే అఖిలేష్ మొగ్గు చూపుతున్నారు. అయితే.. రెండు రోజుల క్రితమే కాంగ్రెస్ నేతలు బీఎస్పీ అధినేత్రి మాయావతి ఇంటికి వెళ్లి కలిశారు. దీంతో అఖిలేష్ అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. అందుకే వెంటనే కాంగ్రెస్ తోనే వుంటానని, సీట్ల సమస్య సమస్యే కాదని, విజయమే ముఖ్యమని తక్కుమని చెప్పుకొచ్చారు.కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ తన పార్లమెంటరీ నియోజకవర్గమైన రాయ్‌బరేలీ నుండి 'మిషన్ 2027'కు శంఖారావం పూరించారు. సీట్ల పంపకాల చర్చల సమయంలో తమ వాదనలను బలంగా వినిపించే లక్ష్యంతో, రాష్ట్రంలో అభ్యర్థులను మరియు పోటీ చేసే స్థానాలను ఎంపిక చేసే ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది.మరోవైపు యూపీ ఎన్నికల్లో సమాజ్ వాదీతో పొత్తు కొనసాగుతుందని కాంగ్రెస్ కూడా ప్రాథమికంగా పేర్కొంటోంది. అయితే.. సీట్ల పంపకం విసయంలోనే భిన్నాభిప్రాయాలు వున్నాయి. గతంలో రెండు సందర్భాల్లో కాంగ్రెస్, ాఖతో పొత్తు పెట్టుకుని ఎన్నికల్లో పోటీ చేసింది. తత్ఫలితంగా, ఒక ప్రశ్న ఉత్పన్నమవుతోంది: 2027లో ాఖ మరియు కాంగ్రెస్ మధ్య సీట్ల పంపకానికి 2017 ఎన్నికల ఫలితాలు ప్రాతిపదికగా నిలుస్తాయా, లేక 2024లో అనుసరించిన సూత్రాన్నే ఇక్కడ కూడా వర్తింపజేస్తారా? అని ప్రశ్నలు వస్తున్నాయి.యూపీ రాజకీయాల్లో కాంగ్రెస్ ? ఎస్పీ మధ్య పొత్తు వచ్చినప్పుడల్లా సీట్ల పంపకమే ప్రస్తావనకు వస్తుంది. ఉత్తరప్రదేశ్‌లో ాఖ-కాంగ్రెస్ కూటమి చెక్కుచెదరకుండా కొనసాగుతుందా? ాఖతో పొత్తు విషయంలో రాహుల్ గాంధీ మౌనం పాటిస్తున్నప్పటికీ, కాంగ్రెస్‌తో తమ కూటమి కొనసాగుతుందని అఖిలేష్ యాదవ్ మాత్రం స్పష్టంగా ప్రకటించారు.ఉత్తరప్రదేశ్‌లో, కాంగ్రెస్ మరియు ాఖ (సమాజ్‌వాదీ పార్టీ) రెండు సందర్భాలలో కలిసి ఎన్నికల్లో పోటీ చేశాయి. మొదటిసారిగా 2017 అసెంబ్లీ ఎన్నికల సమయంలో, ాఖ మరియు కాంగ్రెస్ ఒక కూటమిగా ఏర్పడి ఎన్నికల బరిలోకి దిగాయి; ఆ తర్వాత, 2024 లోక్‌సభ ఎన్నికలలో, ఈ రెండు పార్టీలు తమ ఎన్నికల అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి మరోసారి చేతులు కలిపాయి. 2017లో, ాఖ 311 స్థానాల్లో పోటీ చేయగా, కాంగ్రెస్ 114 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టింది. ఈ స్థానాల్లో తొమ్మిదింటిలో, కాంగ్రెస్ మరియు ాఖ మధ్య "స్నేహపూర్వక పోటీ" జరిగింది. ఈ సారి ఏం జరుగుతుందో చూడాలి

# కామన్ మ్యాన్ పై పెట్రో భారం ఎఫెక్ట్...

హైదరాబాద్, మే 27, సామాన్యుడి జేబుకు మళ్లీ చిల్లులు పడబోతున్నాయి. ఇంధన ధరల పెంపు కేవలం వాహనదారులకే పరిమితం అనుకుంటే పొరపాటే.. దీని ప్రభావం ప్రతి సామాన్యుడి వంటింటి బడ్జెట్‌పై తీవ్రంగా పడనుందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇటీవల పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలతో ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణంమళ్లీ పడగ విప్పునుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. రాబోయే రోజుల్లో రిటైల్ ద్రవ్యోల్బణం ఏకంగా 5 శాతం మార్కును తాకే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. ఈ ప్రతికూల పరిణామాల నేపథ్యంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల తగ్గింపు విషయంలో వెనక్కి తగ్గే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.ఇంధన ధరల పెంపుతో దేశవ్యాప్తంగా రవాణా ఖర్చులు విపరీతంగా పెరుగుతాయి. దేశంలో సరుకు రవాణా వ్యవస్థ అంతా దాదాపుగా డీజిల్‌తో నడిచే భారీ ట్రక్కుల పైనే ఆధారపడి ఉంది. డీజిల్ రేటు పెరిగితే.. కూరగాయలు, పాలు, కిరాణా సరుకుల నుంచి ఎఫ్ఎంసీజీ ఉత్పత్తుల వరకు ప్రతి వస్తువు రవాణా భారం అమాంతం పెరుగుతుంది. ఈ అదనపు వ్యయాన్ని కంపెనీలు తమ లాభాల్లోంచి భరించవు, అంతిమంగా వినియోగదారుడి (సామాన్యుడి) పైనే మోపుతాయి. ఈ చైన్ రియాక్షన్ కారణంగానే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతాయని, తద్వారా ద్రవ్యోల్బణం మళ్లీ 5 శాతం వైపు పరుగులు తీస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.ఇదే సమయంలో గృహ, వాహన రుణాలు తీసుకున్న సామాన్యులకు, మధ్యతరగతి వర్గాలకు ఆర్బీఐ చేదువార్త చెప్పేందుకు సిద్ధమవుతోంది. ద్రవ్యోల్బణం అదుపులోకి వస్తే ఆర్బీఐ రెపో రేటు తగ్గిస్తుందని, తద్వారా తమ ఈఎంఐభారం తగ్గుతుందని ఎంతోకాలంగా ఆశగా ఎదురుచూస్తున్న వారికి నిరాశే ఎదురుకానుంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రాథమిక లక్ష్యం ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచడమే. కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణాన్ని 4 శాతం వద్ద స్థిరంగా ఉంచాలని ఆర్బీఐ టార్గెట్ పెట్టుకుంది. కానీ ఇప్పుడు ఇంధన ధరల సెగతో అది 5 శాతానికి చేరువవుతుండటంతో, ఆర్బీఐ తన విధాన నిర్ణయాల్లో మరింత ఆచితూచి వ్యవహరించనుంది. త్వరలో జరగబోయే ద్రవ్య పరపతి విధాన కమిటీసమావేశంలో వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని ఆర్థికవేత్తలు అంటున్నారు.ఒకవైపు పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు.. దానికి తోడు ఆకాశాన్నంటుతున్న కూరగాయలు, కిరాణా సరుకుల ఖర్చులు.. మరోవైపు ఏమాత్రం తగ్గని బ్యాంక్ ఈఎంఐల భారం. వెరసి ప్రస్తుత ఈ ఆర్థిక పరిణామాలు రాబోయే త్రైమాసికంలో సామాన్యుడిని ఆర్థికంగా మరింత ఉక్కిరిబిక్కిరి చేయడం ఖాయంగా కనిపిస్తోంది.

# డిగ్రీ స్టూడెంట్స్ కు అదిరిపోయే న్యూస్

## ఫైనలియర్ స్టైఫండ్

హైదరాబాద్, మే 27 రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 2026-27 విద్యాసంవత్సరానికి గాను 11 కొత్త అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్స్ కోర్సులను ప్రవేశపెట్టినట్లు కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు. ఈ మూడేళ్ల కోర్సుల్లో చివరి ఏడాది విద్యార్థులు వివిధ కంపెనీల్లో ప్రాక్టికల్ శిక్షణ పొందుతూ నెలకు రూ.7 వేల స్టైపెండ్ అందుకుంటారు. ఈ ఏడాది మొత్తం సీట్లను 11 వేలకు పెంచగా.. కనీసం 8 వేల సీట్లను భర్తీ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. జూన్ 12న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ప్రముఖ పరిశ్రమలతో ఈ మేరకు అవగాహన ఒప్పందాలు జరగనున్నాయి.రాష్ట్రంలో డిగ్రీ పూర్తి చేసిన ప్రతి విద్యార్థికి కచ్చితంగా ఉపాధి లభించాలనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉన్నత విద్యాశాఖ కీలక అడుగులు వేసింది. విద్యార్థులకు సంప్రదాయ విద్యతో పాటు పరిశ్రమల అవసరాలకు తగ్గట్లుగా ఉద్యోగ శిక్షణ ఇచ్చేందుకు అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్స్ కింద కొత్తగా 11 కోర్సులను ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో రాబోయే విద్యాసంవత్సరం (2026-27) నుంచి అందుబాటులోకి తెచ్చారు. ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ఆచార్య బీఎస్ మూర్తి, సీఐఐ విద్యా సలహాదారు శేఖర్‌రెడ్డిలతో కలిసి కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన వెల్లడించారు.ఈ మూడేళ్ల కాలపరిమితి గల డిగ్రీ కోర్సుల్లో చేరే విద్యార్థులు తమ చివరి సంవత్సరం అంతా క్షేత్రస్థాయిలో వివిధ పరిశ్రమలు, కార్పొరేట్ కంపెనీలు, లేదా ప్రభుత్వ అనుబంధ సంస్థల్లో ప్రత్యక్షంగా శిక్షణ పొందాల్సి ఉంటుంది. ఆ అప్రెంటిస్‌షిప్ సమయంలో విద్యార్థులకు ఆర్థిక భరోసాగా నెలకు రూ.7 వేల చొప్పున స్టైపెండ్ కూడా చెల్లిస్తారు. ఈ వినూత్న కోర్సుల ద్వారా అప్రెంటిస్‌షిప్ విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులలో దాదాపు 80 నుండి 90 శాతం మందికి వారు శిక్షణ పొందిన సంస్థల్లోనే శాశ్వత ఉద్యోగాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. ఇందులో భాగంగా.. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జూన్ 12న సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో పలు ప్రముఖ కంపెనీలు, పారిశ్రామిక సంస్థలతో ఉన్నత విద్యాశాఖ అధికారికంగా అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోనుంది.విద్యార్థులు డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ నోటిఫికేషన్ ద్వారా ఈ ఏఈడీపీ కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చు. గత విద్యాసంవత్సరంలో 16 రకాల కోర్సులకు గాను 6 వేల సీట్లు అందుబాటులో ఉండగా కేవలం 1,770 మంది మాత్రమే చేరారు. అయితే ఈసారి ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉండే కోర్సులను చేర్చడంతో పాటు మరో 5 వేల సీట్లను అదనంగా పెంచారు. దీంతో మొత్తం సీట్ల సంఖ్య 11 వేలకి చేరగా.. ఈ విద్యాసంవత్సరంలో కనీసం 8 వేల సీట్లను భర్తీ చేయాలని విద్యాశాఖ లక్ష్యంగా నిర్దేశించుకుంది.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 94 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో మొత్తం 27 రకాల ఏఈడీపీ కోర్సులు అందుబాటులో ఉంటాయని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన 11 కోర్సుల వివరాలను పరిశీలిస్తే.. బీఎస్సీ విభాగంలో ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ సర్వీసెస్, ఈ-మొబిలిటీ అండ్ బ్యాటరీ, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ హార్డ్‌వేర్, హార్టికల్చర్ అండ్ ల్యాండ్ స్కేపింగ్, ఫిషరీస్ అండ్ ఆక్వాకల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్ అండ్ టెక్నాలజీ, డెయిరీ అండ్ పౌల్ట్రీ మేనేజ్‌మెంట్, ఎంబెడెడ్ సిస్టమ్స్ అండ్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి 8 రకాల అధునాతన కోర్సులు ఉన్నాయి. అలాగే.. బీకాం విభాగంలో బిజినెస్ ఎనలిటిక్స్ కోర్సును, బీఏ విభాగంలో యానిమేషన్ అండ్ వీఎఫ్ఎక్స్, ఫిల్మ్ అండ్ టీవీ ప్రొడక్షన్ అనే 2 కొత్త కోర్సులను మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ప్రవేశపెట్టారు.

# హైదరాబాద్ మెట్రోకు ఊపిరి...

హైదరాబాద్, మే 27 హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ అప్పులను తీర్చడం(రీఫైనాన్స్) కోసం ఎల్ అండ్ టీ మెట్రో రైల్ హైదరాబాద్ లిమిటెడ్ సంస్థకు.. ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ రూ.13,527 కోట్ల భారీ రుణాన్ని మంజూరు చేసింది. ఈ డీల్ వార్త బయటకు రాగానే షేర్ మార్కెట్‌లో ఐఆర్ఎఫ్‌సీ షేర్లు 4 శాతం పెరిగి రూ.102 కి చేరుకున్నాయి.మెట్రో ప్రాజెక్ట్ కోసం గతంలో ఎక్కువ వడ్డీకి తీసుకున్న పాత అప్పులను తీర్చేసి.. వాటి స్థానంలో తక్కువ వడ్డీకి, ఎక్కువ కాలపరిమితితో కొత్త అప్పును తీసుకోవడాన్నే 'రీఫైనాన్సింగ్' అంటారు. ఈ రూ13,527 కోట్ల రుణాన్ని 20 ఏళ్ల పాటు ప్రతి మూడు నెలలకొకసారి ఈఎంఐ (త్రైమాసిక వాయిదాలు) రూపంలో మెట్రో సంస్థ చెల్లిస్తుంది.ఈ అప్పు తీసుకోవడానికి ఎలాంటి ప్రాసెసింగ్ ఫీజు గానీ, ముందే అప్పు తీర్చేస్తే వేసే పెనాల్టీలు గానీ లేవు. దీనివల్ల మెట్రో ప్రాజెక్టుపై ఆర్థిక భారం చాలా వరకు తగ్గుతుంది.హైదరాబాద్ మెట్రో ప్రస్తుత పరిస్థితి చూసుకుంటే.. హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 ప్రాజెక్టులో 3 కారిడార్లలో 57 స్టేషన్లతో మొత్తం 69.2 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం మోడల్‌లో ప్రపంచంలోనే నిర్మించిన అతిపెద్ద మెట్రో ప్రాజెక్టులలో ఇది ఒకటి. ప్రస్తుతం రోజూ 5 లక్షల మందికి పైగా ప్రయాణికులు మెట్రోలో ప్రయాణిస్తున్నారు.ఈ ఆర్థిక ఊరట వల్ల తెలంగాణ ప్రభుత్వం తదుపరి మెట్రో విస్తరణ పనులను (కొత్త రూట్లు, లాస్ట్ మైల్ కనెక్టివిటీ) మరింత వేగవంతం చేసే అవకాశం ఉంటుందిసాధారణంగా ఎఖీఈఅ సంస్థ కేవలం రైల్వే రంగానికి (రైళ్లు, పట్టాల నిర్మాణం) మాత్రమే నిధులు సమకూరుస్తుంది. కానీ ఇప్పుడు మొదటిసారిగా మెట్రో లాంటి పబ్లిక్ యుటిలిటీ (ప్రజా రవాణా) మౌలిక సదుపాయాలకు కూడా అప్పులు ఇవ్వడం ప్రారంభించింది. తమ వ్యాపారాన్ని ఇతర రంగాలకు విస్తరించడంలో ఇదొక పెద్ద అడుగు అని కంపెనీ పేర్కొంది.జూలై 2024 లో ఈ షేర్ ధర అత్యధికంగా రూ.229 కి చేరింది. ఆ తర్వాత కాలంలో ఈ షేర్ భారీగా పతనమై దాదాపు 56 శాతం విలువను కోల్పోయింది. వరుసగా మూడేళ్లు లాభాలు ఇచ్చిన ఈ స్టాక్.. 2025లో 17 శాతం నష్టాన్ని మిగిల్చింది. ఈ 2026 సంవత్సరంలో కూడా ఇప్పటివరకు 20 శాతం మేర పడిపోయింది. ప్రస్తుతం జరిగిన ఈ రూ.13,527 కోట్ల మెట్రో డీల్ తర్వాత ఈ షేర్ మళ్లీ పుంజుకుంటుందని పెట్టుబడిదారులు ఆశిస్తున్నారు.

### మూసాపేట ఉడిపి హోటల్ లో బొద్దింకలు, ఈగలు

# సీజ్ చేసిన అధికారులు

హైదరాబాద్ సీఎంసీ ఆహార భద్రతా బృందాలు మూసాపేటలోని ఉడుపి ఉపహార్ హోటల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి. ఈ తనిఖీల్లో వంటగదిలో బొద్దింకలు, ఈగలు ఉండటం, డ్రైనేజీ జామ్ కావడం, వండిన బిర్యానీ, మంచూరియా, పిండి పదార్థాలను ఫ్రీజర్లో అపరిశుభ్రంగా నిల్వ ఉంచడంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గడువు ముగిసిన ఫుడ్ లైసెన్స్తో హోటల్ నడుపుతుండటంతో అధికారులు ఆ ప్రాంగణాన్ని తక్షణమే సీజ్ చేశారు.

# జూన్ 5 తర్వాతే తెలంగాణకు రుతుపవనాలు

హైదరాబాద్, మే 27 ఈ ఏడాది భారత్‌లో పలు రాష్ట్రాల్లో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉంటుందని కొన్ని రోజుల కిందట ఐఎండీ తెలిపింది. అయితే ఈ ఏడాది వానాకాలం ఆలస్యంగా ప్రారంభం కానుంది. నైరుతి రుతుపవనాలు జూన్ ఐదో తేదీ తర్వాతే తెలంగాణ రాష్ట్రాన్ని తాకే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. దేశ దక్షిణ ప్రాంతాన్ని మే 25 నాడే తాకుతాయని తొలుత అంచనా వేశారు. కానీ ఎల్‌నినో పరిస్థితుల కారణంగా నైరుతి రుతుపవనాల కదలికల్లో వేగం తగ్గిందదని అధికారులు తెలిపారు. హిందూ మహాసముద్రం, బంగాళాఖాతంలో విస్తరిస్తూ వచ్చిన నైరుతి రుతుపవనాలు ప్రస్తుతం శ్రీలంక సగం వరకు వచ్చి నిలిచిపోవడంతో ఆలస్యం కానుంది. సాధారణంగా మే చివరికల్లా తెలంగాణను తాకాల్సిన రుతుపవనాలు, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో జూన్ 5 నుంచి 10వ తేదీ మధ్య వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. ఈ కారణాలతో ఈ ఏడాది సాధారణం కంటే వర్షపాతం తక్కువ నమోదయ్యే ప్రమాదం ఉందని భారత వాతావరణ శాఖ పేర్కొంది. జూన్, జులై, ఆగస్టు, సెప్టెంబరు నెలల్లోనూ వర్షాలపై ప్రభావం పడుతుందని తెలుస్తోంది. తెలంగాణలో భానుడి భగభగలు ఇలాగే కొనసాగుతాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఎండ తీవ్రత అధికంగా ఉండటం, ప్రజలు వడదెబ్బతో అధిక సంఖ్యలో చనిపోతుండటంతో కొన్ని జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ అయింది. జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, ఖమ్మం జిల్లాలకు రెడ్ అలర్ట్' జారీ చేయగా, అక్కడ 45 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. ముఖ్యంగా కొన్ని జిల్లాల్లో వడగాలులు వీస్తున్నందున ప్రజలు పిట్టల్లా రాలిపోతున్నారు. ఎన్నో కుటుంబాలలో ఎండ తీవ్రత, వడగాలులు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అదే సమయంలో ద్రోణి కారణంగా కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. మరోవైపు నైరుతి రుతుపవనాల రాక ఆలస్యం కావడంతో రాష్ట్రం నిప్పుల కుంపటిలా మారింది. ఏపీలో సోమవారం ఒక్కరోజే 18 మంది చనిపోగా, తెలంగాణలో 54 మంది వడదెబ్బ, ఎండ తీవ్రత కారణంగా చనిపోయారు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో 46 డిగ్రీల పైన, మరో 6 జిల్లాల్లో 45.2 నుంచి 45.8 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. 16 జిల్లాల్లోని 145 మండలాల్లో తీవ్ర వడగాలులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 19 మండలాలు, మంచిర్యాలలో 17 మండలాల్లో, సూర్యాపేటలో 14, ఖమ్మంలో 13 మండలాలతో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాలు ప్రజలు ఎండ వేడికి తట్టుకోలేకపోతున్నారు. ఏపీలోని కృష్ణా జిల్లాలోని కంకిపాడు, పెనమలూరు ప్రాంతాలలో గరిష్ఠంగా 48.1 డిగ్రీల రికార్డు స్థాయి ఉష్ణోగ్రత నమోదు కాగా, బాపట్ల జిల్లా కూచినపూడిలో 46.4 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది. మొత్తం 14 జిల్లాల పరిధిలో ఉన్న 115 మండలాల్లో ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల మార్కును దాటడం ఎండ తీవ్రతను తెలుపుతుంది. ద్దం పడుతోంది.

ఈ కోరలు చాచిన ఎండల వడదెబ్బకు తాళలేక వేర్వేరు ప్రాంతాల్లో పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. మే నెలాఖరు వరకు ఎండల తీవ్రత ఇలాగే ఉంటుందని, ప్రజలు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని సూచిస్తున్నారు.

# వాట్సప్ లో గ్రేటర్ సేవలు




హైదరాబాద్, మే 27 హైదరాబాద్‌లో బర్త్ సర్టిఫికెట్ సవరణ కోసమో లేదా ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లింపు కోసమో ప్రభుత్వ ఆఫీస్‌ల చుట్టూ తిరగడం అంటే అగ్నిపరీక్షే. కానీ, మారుతున్న కాలంతోపాటు పాలన కూడా ప్రజల అరచేతిలోకి వచ్చేసింది. తెలంగాణ ప్రభుత్వ ఐటీ, కమ్యూనికేషన్ల విభాగం ఆధ్వర్యంలోని మీ సేవ ప్లాట్‌ఫామ్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజల కోసం విప్లవాత్మక మార్పులు చేపట్టింది. తెలంగాణ మీ సేవ ప్లాట్‌ఫామ్ తన వాట్సాప్ చాట్‌బాట్ సేవలను మరింత విస్తరించింది. గతంలో ఉన్న సేవల కంటే అదనంగా, ఇప్పుడు తొమ్మిది కొత్త జీహెచ్ఎంసీ సేవలను ఈ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో చేర్చారు. దీని వల్ల హైదరాబాద్ నివాసితులు తమ ఇంటి నుంచే కేవలం ఒక వాట్సాప్ మెసేజ్‌తో తమ పనులను పూర్తి చేసుకోవచ్చు. కార్యాలయాలకు వెళ్లి గంటల తరబడి వేచి చూడాల్సిన అవసరం లేకుండానే, నేరుగా చాట్ ఇంటర్‌ఫేస్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి వీలు కలుగుతుంది. ఆస్తి పన్ను సేవలు, పన్ను చెల్లింపులు, విచారణలు అందుబాటులోకి వచ్చాయి. వ్యాపారస్తులు సులభంగా తమ లైసెన్స్‌లను అప్‌డేట్? చేసుకోవచ్చు. పేర్లు లేదా ఇతర వివరాలు జనన ధృవీకరణ పత్రాల్లో సవరణలు ఉంటే సరిదిద్దుకోవచ్చు. ప్రాపర్టీ డోర్ నంబర్ సవరణ చేసుకోవచ్చు. పేరు మార్పు, సవరణ, ఇంటి వద్ద జరిగిన జననాల నమోదు, ఇంటి వద్ద జరిగిన మరణాల నమోదు, ఇతర పౌర సేవలు ఇందులో పొందవచ్చు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పౌర సేవలను డిజిటలైజ్ చేయాలనే లక్ష్యంతో ఈ చర్యలు చేపట్టింది. ప్రతి ఒక్కరి దగ్గర స్మార్ట్ ఫోన్, వాట్సాప్ అందుబాటులో ఉన్నాయి. ఇతర యాప్‌లు డౌన్‌లోడ్ చేయాల్సిన అవసరం లేకుండా నేరుగా పని పూర్తి అవుతుంది. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే శ్రమ, రవాణా ఖర్చులు తప్పుతాయి. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వం నుంచే సేవలు పొందవచ్చు. గత ఏడాది నవంబర్ 18న ప్రారంభమైన ఈ వాట్సాప్ ఛానెల్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ముఖ్యంగా ఆదాయ ధృవీకరణ పత్రాలు, పోలీసు చాలనాలు, విద్యుత్ బిల్లుల చెల్లింపుల కోసం ప్రజలు దీనిని విరివిగా వాడుతున్నారు. మీసేవ వాట్సాప్ సేవలను ఉపయోగించుకోవడం చాలా సులభం. దీని కోసం మీరు ఫాలో చేయాల్సిన స్టెప్స్ ఉన్నాయి ముందుగా మీరు 8096958096 నెంబర్‌ను సేవ్ చేసి పెట్టుకోవాలి. వాట్సాప్‌లోకి వెళ్లి ఈ నెంబర్‌కు హాయ్, హాలో అని మెసేజ్ చేయాలి. మీరు మెసేజ్ పంపగానే చాట్‌బాట్ స్పందిస్తుంది. స్క్రీన్‌పై కనిపించే ప్రాంప్ట్‌లను అనుసరిస్తూ మీకు కావాల్సిన సేవను ఎంచుకోండి. ఒక వేళ ఆ సేవకు ఫీజు ఉంటే అక్కడే ఉన్న లింక్ ద్వారా ఆన్‌లైన్‌లో పేమెంట్ పూర్తి చేయవచ్చు.

# పాలమూరుకు తగ్గనున్న నీటి కష్టాలు

## బ్రిడ్జి నిర్మాణానికి రెండు రాష్ట్రాలు అంగీకారం

మహబూబ్ నగర్, మే 27, తెలంగాణ, కర్ణాటక అంతరాష్ట్ర సరిహద్దుల్లో కృష్ణానదిపై ఒక కొత్త బ్యారేజీతో పాటు వంతెనను నిర్మించేందుకు రెండు రాష్ట్రాల మధ్య కీలక చర్చలు ప్రారంభమయ్యాయి. ఉన్నత స్థాయి భేటీలో కర్ణాటక ప్రభుత్వం ఈ ప్రతిపాదనను తీసుకురాగా.. తెలంగాణ ప్రభుత్వం కూడా దీనిపై సానుకూలత వ్యక్తం చేస్తూ పరిశీలిస్తోంది. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణా మండల పరిధిలోని కొల్పూరు గ్రామానికి, కర్ణాటకలోని రాయచూరు జిల్లా కోర్తుండా గ్రామానికి మధ్యలో ఈ బ్యారేజీని నిర్మించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. జూరాల జలాశయానికి ఎగువన, కర్ణాటకలోని గుర్జాపూర్, గూగల్ చిన్న బ్యారేజీలకు దిగువన ఈ కొత్త ప్రాజెక్టు రానుంది.సుమారు రెండు టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో ఈ బ్యారేజీని నిర్మిస్తే.. తెలంగాణలోని మక్తల్ నియోజకవర్గ పరిధిలోని అనేక గ్రామాలకు తాగు, సాగునీటి అవసరాలు పూర్తిగా తీరనున్నాయి.

నీటి లభ్యతతో పాటు ఈ బ్యారేజీపై వంతెనను కూడా నిర్మించడం వల్ల ప్రస్తుతం రాయచూరు సమీపంలోని శక్తినగర్, కృష్ణా మండలం మధ్య ఉన్న పాత వంతెనపై ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టుతో పాటు భీమా నదిపైనా మరో చిన్న బ్యారేజీ, వంతెన నిర్మించాలనే ప్రతిపాదనను తెలంగాణ ప్రభుత్వం తెరపైకి తెచ్చింది. సోమవారం నాటి సమావేశంలో తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి ఈ కొత్త ప్రతిపాదనను కర్ణాటక ప్రతినిధుల ముందుకు తీసుకెళ్లారు.నారాయణపేట జిల్లాలోని తంగడిగి, కర్ణాటకలోని సుగూరు గ్రామాల మధ్య భీమానదిపై 0.25 టీఎంసీల సామర్థ్యంతో దీనిని నిర్మించాలని కోరారు. ఈ చిన్న బ్యారేజీ నిర్మాణం వల్ల ఇరు రాష్ట్రాల సరిహద్దు రైతులకు, ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అంచనా వేస్తున్నారు. కృష్ణానదిపై ప్రతిపాదించిన ప్రధాన బ్యారేజీని రెండు రాష్ట్రాలు సంయుక్తంగా నిర్మించి వ్యయాన్ని సమానంగా పంచుకోవడం ద్వారా ఉమ్మడిగా ప్రయోజనం పొందవచ్చనే కోణంలో చర్చలు జరుగుతున్నాయి. ఈ అంతరాష్ట్ర ప్రాజెక్టు నిర్మాణ అంచనా వ్యయం దాదాపు రూ.500 కోట్ల వరకు ఉండవచ్చని నీటిపారుదల రంగ నిపుణులు ప్రాథమికంగా లెక్కగట్టారు.కృష్ణానదిపై ప్రతిపాదించిన బ్యారేజీకి సంబంధించి హైడ్రాలజీ, ముంపు ప్రాంతాలు, సాంకేతికాంశాలను క్షుణ్ణంగా ఖరారు చేసేందుకు ఇరు రాష్ట్రాల నీటిపారుదలశాఖల ఇంజినీర్లతో ఒక సంయుక్త కమిటీని ఏర్పాటు చేయాలని సోమవారం నాటి సమావేశంలో నిర్ణయించారు. ఈ ఉమ్మడి కమిటీ క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలపై సమగ్ర నివేదికను సిద్ధం చేయనుంది. ఆ నివేదిక అందిన తర్వాత రెండు రాష్ట్రాల మంత్రులు, ఉన్నతాధికారులు మరోమారు సమావేశమై తుది నిర్ణయం తీసుకోనున్నారు

# భూవివాదం వెనుక రాజకీయ నేతల హస్తం



హైదరాబాద్, మే 27, సినీ గేయరచయిత అనంత్ శ్రీరామ్ సోమవారం పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యక్షమయ్యారు. జిల్లా యంత్రాంగం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొని, తన కుటుంబానికి ఎదురవుతున్న వేధింపులపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఒక భూవివాదం కారణంగా తన వృద్ధులైన తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని, వారికి తక్షణమే రక్షణ కల్పించాలని ఆయన విన్నవించారు. యలమంచిలి మండలం దొడ్డిపట్లలో తమకు ఉన్న 5 సెంట్ల ఉమ్మడి స్థలం విషయంలో వివాదం నెలకొందని అనంత్ శ్రీరామ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ స్థలాన్ని కొంతమంది అక్రమంగా ఆక్రమించుకున్నారని ఆయన ఆరోపించారు. అయితే, ఈ వివాదంలో మాజీ మంత్రి చేగొండి హరిరామ జోగయ్య కుమారుడు, చేగొండి సూర్యప్రకాష్ జోక్యం చేసుకుని తన తల్లిదండ్రులను బెదిరిస్తున్నారని ఆయన ఆరోపణలు చేశారు. సదరు స్థల వివాదం ప్రస్తుతం న్యాయస్థానం పరిధిలో ఉందని, విచారణ జరుగుతుండగానే రాజకీయ పలుకుబడితో తమపై ఒత్తిడి తెస్తున్నారని అనంత్ శ్రీరామ్ ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు తీర్పు వచ్చే వరకు వేచి చూడకుండా, వృద్ధులైన నా తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురిచేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. చట్టంపై గౌరవంతో తాను అధికారులను ఆశ్రయించినట్లు ఆయన మీడియాకు తెలిపారు. గ్రామంలో ఉంటున్న తన తల్లిదండ్రులకు ప్రాణహాని ఉందని, రాజకీయ నాయకుల అనుచరుల నుంచి వారికి ముప్పు పొంచి ఉందని అనంత్ శ్రీరామ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ , ఎస్పీకి తన ఫిర్యాదు ప్రతిని అందజేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, వివాదాస్పద స్థలంలో యథాతథ స్థితి ని కాపాడాలని ఆయన కోరారు. అనంత్ శ్రీరామ్ ఫిర్యాదును స్వీకరించిన జిల్లా అధికారులు, ఈ అంశంపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని యలమంచిలి తహసీల్దార్ , పోలీసు అధికారులను ఆదేశించారు. చట్టపరంగా బాధితులకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. అనంత్ శ్రీరామ్ , చేగొండి హరిరామ జోగయ్య కుటుంబాల మధ్య భూవివాదం ఉన్నా.. వారు సమీప బంధువులే. అనంత్ శ్రీరామ్ మాజీ మంత్రి చేగొండి హరిరామ జోగయ్యకు స్వయానా మేనల్లుడు. సొంత సోదరి కుమారుడు . అనంత్ శ్రీరామ్‌లోని సాహిత్య ప్రతిభను గుర్తించి, ఆయనను సినిమా రంగానికి పరిచయం చేయడంలో చేగొండి హరిరామ జోగయ్య కీలక పాత్ర పోషించారు. తన మేనల్లుడికి పాటల రచయితగా అవకాశాలు రావాలని జోగయ్య స్వయంగా అనేకమంది దర్శకులు, నిర్మాతల దగ్గర సిఫార్సు చేశారు. ఒకప్పుడు ఒకే గొడుగు కింద ఎదిగిన ఈ రెండు కుటుంబాల మధ్య ఇప్పుడు 5 సెంట్ల భూమి కోసం వివాదం చెలరేగడం, అది కలెక్టరేట్ మెట్లెక్కడం పశ్చిమగోదావరి జిల్లా రాజకీయ, సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

ఆయనే భూ కబ్జాదారుడు

సినీ పాటల రచయిత అనంత శ్రీరామ్ , ఆయన బంధువు చేగొండి సూర్యప్రకాష్ మధ్య మొదలైన ఆస్తి వివాదం ఇప్పుడు రాజకీయ, న్యాయపరమైన మలుపులు తిరుగుతోంది. అనంత శ్రీరామ్ తన కుటుంబానికి రక్షణ కల్పించాలని, తన తల్లిదండ్రులను సూర్యప్రకాష్ బెదిరిస్తున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఆరోపణలపై సూర్యప్రకాష్ ఘాటుగా స్పందించారు. అనంత శ్రీరామ్ చేస్తున్న ఆరోపణలన్నీ పచ్చి అబద్ధాలని, తనపై కావాలనే నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అనంత శ్రీరామ్ తన డబ్బు, పరపతి, రాజకీయ పలుకుబడిని ఉపయోగించి తనను వ్యక్తిగతంగా వేధిస్తున్నారని సూర్యప్రకాష్ ఆరోపించారు. తనపై కక్షపూరితంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఈ క్రమంలోనే ఆయనపై పరువు నష్టం దావా వేయబోతున్నట్లు ప్రకటించారు. తన చరిత్ర నిష్కళంకమని, తనపై ఇప్పటివరకు కనీసం ఒక్క పోలీస్ కేసు కూడా లేదని ఈ సందర్భంగా సూర్యప్రకాష్ గుర్తు చేశారు. అనంత శ్రీరామ్ మాటలకు భయపడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. అసలు వివాదం ఆస్తికి సంబంధించిందని సూర్యప్రకాష్ వివరించారు. తన తాతయ్య చేగొండి కృష్ణమోహన్ రావుకు చెందిన ఆస్తిని అనంత శ్రీరామ్ అక్రమ మార్గాల్లో స్వాధీనం చేసుకున్నారని ఆయన సంచలన ఆరోపణ చేశారు. ఆ ఆస్తిని కాజేసేందుకే తనను అడ్డు తొలగించుకోవాలని చూస్తున్నారని, అందుకే ఇలాంటి డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంత శ్రీరామ్ ఒక "పెద్ద భూ కబ్జా రాయుడు" అంటూ ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అనంత శ్రీరామ్ తల్లిదండ్రులను తాను బెదిరించినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని సూర్యప్రకాష్ తేల్చి చెప్పారు. నేను వారిని బెదిరించినట్లు కనీసం ఒక్క ఆధారమైనా నిరూపిస్తే దేనికైనా సిద్ధం అని ఆయన సవాల్ విసిరారు. లేనిపోని ఫిర్యాదులతో అధికారులను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని హితవు పలికారు. కేవలం తన స్వార్థం కోసం వృద్ధులైన తల్లిదండ్రులను ఈ వివాదంలోకి లాగడం సరికాదని ఆయన విమర్శించారు. ఒకవైపు అనంత శ్రీరామ్ తన తల్లిదండ్రులకు ప్రాణాలకు ముప్పు ఉందని కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, మరోవైపు సూర్యప్రకాష్ భూ కబ్జా ఆరోపణలు చేస్తూ కోర్టుకు వెళ్తామనడం చర్చనీయాంశమైంది. ఈ వ్యవహారంపై అధికారులు ఎలాంటి విచారణ జరుపుతారో ,పోలీసులు ఈ వివాదాన్ని ఎలా పరిష్కరిస్తారో వేచి చూడాలి.

# రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ కు తీవ్ర గాయాలు




హైదరాబాద్ పెద్ద అంబర్‌పేట్–హయత్ నగర్ జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున ఒక ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా దూసుకొచ్చిన టిప్పర్ లారీ.. ముందు వెళ్తున్న మరో లారీని బలంగా ఢీకొట్టడంతో, టిప్పర్ క్యాబిన్ పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. ఈ ప్రమాదంలో టిప్పర్ డ్రైవర్ క్యాబిన్ లోపల తీవ్ర గాయాలతో ఇరుక్కుపోయి మృత్యువుతో పోరాడాడు. హయత్ నగర్ వైపు నుండి ఆటో నగర్ వైపు వెళ్తున్న ఒక లారీ టైర్ ఒక్కసారిగా పేలిపోయింది. దీంతో డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఆ లారీ రోడ్డు మధ్యలోని డివైడర్‌ను బలంగా ఢీకొట్టి ఆగిపోయింది. అయితే, అదే సమయంలో అదే మార్గంలో వెనుక నుండి అతివేగంగా దూసుకొచ్చిన ఒక టిప్పర్ లారీ.. డివైడర్‌ను ఢీకొట్టి ఆగి ఉన్న లారీని వెనుక భాగం నుండి అత్యంత బలంగా ఢీకొట్టింది. ఈ ఘోర ఢీకొట్టుడు ప్రభావానికి టిప్పర్ ముందు భాగం పూర్తిగా నలిగిపోయింది. దీంతో డ్రైవర్ సీట్ లోనే కూరుకుపోయి, క్యాబిన్ ఇనుప రేకుల మధ్య తీవ్ర గాయాలతో ఇరుక్కుపోయాడు. సమాచారం అందుకున్న వెంటనే హయత్ నగర్ పోలీసులు, 108 అత్యవసర సేవల సిబ్బంది యుద్ధప్రాతిపదికన ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్యాబిన్ పూర్తిగా నలిగిపోవడంతో డ్రైవర్‌ను బయటకు తీయడం పోలీసులకు సవాల్‌గా మారింది. గ్యాస్ కట్టర్లు, ఇతర పరికరాల సహాయంతో పోలీసులు, 108 సిబ్బంది సుమారు గంట సేపటి వరకు శ్రమించి క్యాబిన్ భాగాలను తొలగించారు. అత్యంత చాకచక్యంగా డ్రైవర్‌ను సురక్షితంగా బయటకు తీసి, ప్రాథమిక చికిత్స అనంతరం చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై కొంత సమయం పాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు క్రేన్ సహాయంతో ప్రమాదానికి గురైన వాహనాలను పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అత్తాపూర్ జాయ్ ఆసుపత్రిలో ఉద్రిక్తత:

## స్టంట్ వేస్తూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి..

## కుటుంబ సభ్యుల ఆందోళన

వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ప్రాణాలు కోల్పోయాడంటూ అత్తాపూర్ పరిధిలోని ప్రముఖ 'జాయ్ (జిూఎ) ఆసుపత్రి' వద్ద మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.?అసలేం జరిగిందంటే..??మధుబన్ కాలనీకి చెందిన శ్రీనివాసరావు (45) అనే వ్యక్తి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నారు. ఆయనకు మంచి క్రికెటర్‌గా, బ్యాట్స్‌మెన్‌గా కూడా స్థానికంగా గుర్తింపు ఉంది. కాగా, నిన్న రాత్రి శ్రీనివాసరావుకు అకస్మాత్తుగా ఛాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు మొదట సమీపంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు.?మరుసటి రోజు (ఈరోజు) ఉదయం తదుపరి వైద్యం నిమిత్తం అత్తాపూర్ లోని జాయ్ (జిూఎ) ఆసుపత్రికి తీసుకువచ్చారు. అక్కడ వైద్యులు ఆయనకు యాంజియోగ్రామ్ పరీక్ష నిర్వహించగా.. గుండెలో ఎడమ వైపు 90 శాతం, కుడి వైపు 10 శాతం బ్లాక్‌లు ఉన్నట్లు గుర్తించారు. దీనికి చికిత్సలో భాగంగా వైద్యులు గుండెకు స్టంట్ (ాబివనిబి) వేసే ప్రక్రియను ప్రారంభించారు. అయితే, స్టంట్ వేస్తున్న సమయంలోనే శ్రీనివాసరావు అకస్మాత్తుగా మృతి చెందారు.?వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ ఆగ్రహం:?ఆసుపత్రి యాజమాన్యం, వైద్యుల నిర్లక్ష్యం వల్లే శ్రీనివాసరావు ప్రాణాలు కోల్పోయారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తిని స్టంట్ పేరిట ప్రాణాలు తీశారని ఆరోపించారు. తమకు న్యాయం జరిగే వరకు శ్రీనివాసరావు మృతదేహాన్ని ఆసుపత్రి నుంచి కదిలించేది లేదంటూ భీష్మించుకు కూర్చున్నారు. ఈ క్రమంలో ఆసుపత్రి సిబ్బందిలో ఒకరిపై దాడి జరగడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది.?కన్నీరు మున్నీరవుతున్న కుటుంబ సభ్యులు:అప్పటివరకు తమతో ఎంతో యాక్టివ్‌గా ఉన్న శ్రీనివాసరావు అకస్మాత్తుగా మరణించడంతో కుటుంబంలో తీవ్ర విషాదం నిండింది. శ్రీనివాసరావుకు 7 ఏళ్ల కుమారుడు ఉన్నాడు. తండ్రి విగతజీవిగా పడి ఉండటం చూసి ఆ బాలుడు ఏడుస్తున్న తీరు అక్కడున్న వారిని తీవ్రంగా చలింపజేసింది.?రంగంలోకి దిగిన పోలీసులు ? కేసు నమోదు:?ఆసుపత్రి యాజమాన్యం ఇచ్చిన సమాచారం మేరకు అత్తాపూర్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న మృతుడి బంధువులతో మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అనంతరం శ్రీనివాసరావు బంధువులను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి వారి నుంచి రాతపూర్వక ఫిర్యాదును స్వీకరించి, కేసు నమోదు చేశారు.?ప్రస్తుతం పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం శ్రీనివాసరావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

# కార్పొరేట్ కంపెనీల కోసం పేదల భూములు త్యాగం చేయొద్దు

## విశాఖ గూగుల్ ౦ఎ డేటా సెంటర్ ప్రాజెక్టుపై ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆందోళన

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ విశాఖపట్నంలో ప్రతిపాదిత అధానీ గూగుల్ ౦ఎ డేటా సెంటర్ ప్రాజెక్టుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. భారీ స్థాయిలో భూమి పూజలు నిర్వహిస్తూ, పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నప్పటికీ, ఈ ప్రాజెక్ట్ వల్ల నిజంగా స్థానిక ప్రజలకు ఎంత ప్రయోజనం కలుగుతుందో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు, మంత్రి నారా లోకేష్ గారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొనడం ద్వారా భారీ ప్రచారం చేస్తున్నారని పేర్కొన్న వంశీకృష్ణ గారు, మరోవైపు స్థానిక ప్రజలు, ముఖ్యంగా దళితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అనేక వార్తా కథనాల ప్రకారం ప్రజల భూములు లాక్కోవడం జరుగుతోందనే ఆరోపణలు వస్తున్నాయని, కోట్ల రూపాయల విలువైన భూములను అతి తక్కువ ధరలకు కంపెనీలకు అప్పగించడం అన్యాయమని విమర్శించారు. "ఆత్మనిర్భర్ భారత్ అంటే మన దేశ యువతకు, చిన్న పరిశ్రమలకు, స్థానిక కంపెనీలకు అవకాశాలు కల్పించడం కావాలి. కానీ విదేశీ లేదా పెద్ద కార్పొరేట్ కంపెనీలకే ప్రయోజనం కలిగేలా ప్రభుత్వాలు వ్యవహరిస్తే అది ప్రజల ఆత్మగౌరవానికి విరుద్ధం," అని వంశీకృష్ణ పేర్కొన్నారు.

దేశంలోని నిరుద్యోగ యువత, కార్మికులు, చిన్న వ్యాపారులు ఎన్నో ఇబ్బందులు పడుతున్న సమయంలో, వారి సమస్యలను పక్కన పెట్టి భారీ కార్పొరేట్ సంస్థలకు వేల ఎకరాల భూములు కేటాయించడం బాధాకరమని ఆయన అన్నారు. దళితుల హక్కులను కించపరిచే విధంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా ప్రజలు చూస్తూ ఊరుకోరని స్పష్టం చేశారు. గూగుల్ ౦ఎ డేటా సెంటర్ల వల్ల భవిష్యత్తులో నీటి కొరత, కాలుష్య సమస్యలు, విద్యుత్ వినియోగ భారం పెరిగే ప్రమాదం ఉందని వంశీకృష్ణ గారు హెచ్చరించారు. అమెరికా వంటి దేశాల్లో ఇప్పటికే ఇలాంటి సమస్యలు తలెత్తిన ఉదాహరణలు ఉన్నాయని, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లో కూడా అదే పరిస్థితి రాకుండా ముందుగానే సమగ్ర సమీక్ష చేయాలని ఆయన డిమాండ్ చేశారు. "అభివృద్ధి పేరుతో ప్రజల భూములు, హక్కులు కోల్పోయే పరిస్థితి రావొద్దు. స్థానిక ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని, దళితులు, పేదలు, రైతుల హక్కులను కాపాడే విధంగా మాత్రమే ప్రభుత్వం ముందుకు వెళ్లాలి," అని ఎంపీ గడ్డం వంశీకృష్ణ గారు పేర్కొన్నారు. ప్రజా హక్కుల పరిరక్షణ కోసం తాను ఎప్పటికప్పుడు పోరాడుతానని, ప్రజల తరఫున నిరంతరం గళమెత్తుతానని వంశీకృష్ణ స్పష్టం చేశారు

# చిలకలగూడలో పోలీసుల అవగాహనా కార్యక్రమాలు

హైదరాబాద్ జాగృత్ హైదరాబాద్ సురక్షిత్ హైదరాబాద్ లో భాగంగా ఈరోజు చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని నామాల గుండు చౌరస్తాలో వివిధ రకాల సైబర్ నేరాల గురించి మరియు సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఎవరు కూడా గుర్తుతెలియని వ్యక్తులు పంపిన మెసేజ్లకు గాని, లింక్స్ కు గాని, వీడియో కాల్స్ కు కానీ స్పందించరాదు. మీ యొక్క వ్యక్తిగత వివరాలను, బ్యాంక్ అకౌంట్ నెంబర్లను, ఆధార్ కార్డు నెంబర్లను, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు నెంబర్లను మరియు ఓటీపీలను ఎవరు కూడా గుర్తుతెలియని వ్యక్తులతో పంచుకోరాదు, గుర్తుతెలియని వ్యక్తులు చెప్పే మాటలను నమ్మరాదు, డిజిటల్ అరెస్టు అనేది ఎక్కడ చట్టంలో లేదు కనుక డిజిటల్ అరెస్టు అని ఎవరైనా మోసం చేయడానికి ప్రయత్నిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయండి, డబ్బులు ఇతర అకౌంట్లకు పంపేటప్పుడు లేదా ఏదైనా లింకును ఓపెన్ చేసి వివరాలు అప్డేట్ చేసేటప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించండి, అది సైబర్ నేరానికి దారి తీయవచ్చు, ఎవరైనా ఇట్టి సైబర్ నేరాలతో మోసపోతే వెంటనే గోల్డెన్ అవర్లో 1930 కి ఫోన్ చేసి వివరాలు తెలియజేస్తే జీరో ఎఫైర్ నమోదు అవుతుంది, ఆ తర్వాత సంబంధిత పోలీస్ స్టేషన్ కి జీరో ఎఫైర్ ట్రాన్స్ఫర్ చేయబడుతుంది, మరియు మీ యొక్క వివరాలనుసేకరించిన తర్వాత కోర్టు నిబంధన నిబంధనల ప్రకారము పోగొట్టు కున్న డబ్బులనుబాధితులకు ఇవ్వడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో చిలుకలగూడ ఏసీపీ కే.శశాంక్ రెడ్డి, చిలకలగూడ ఎస్సై అనిల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అంబులెన్స్ కు దారి లేక .రోగి ప్రాణాలు గాల్లోకి..

సికింద్రాబాద్.. బోయిన్ పల్లి అంబేద్కర్ నగర్ లో అమానుష సంఘటన చోటు చేసుకుంది. పోచయ్య అనే 60 ఏళ్ల వృద్ధుడికి గుండె సంబంధిత సమస్య రావడంతో కుటుంబ సభ్యులు అంబులెన్స్ కు సమాచారం అందించడంతో హుటాహుటిన అంబులెన్స్ అతని ఇంటికి చేరుకుంది.
అతని ఆసుపత్రికి తీసుకువెళ్లే క్రమంలో రహదారికి ఇరువైపులా మార్కెట్ కు సంబంధించిన కూరగాయలు రవాణా చేసే ఇతర వాహనాలు నిలిపి ఉండడంతో అంబులెన్స్ కు దారి లేక అక్కడే చిక్కుకుంది. దాదాపు గంటసేపు అక్కడే అంబులెన్స్ చిక్కుకోవడంతో పోచయ్య పరిస్థితి క్షీణించడంతో గుండెపోటు వచ్చి అంబులెన్స్ లోని ప్రాణాలు కోల్పోయాడు. అంబులెన్స్ బయటకు వెళ్లేందుకు దారి లేకపోవడంతో అంబులెన్స్ లో ఉన్న పోచయ్య చనిపోవడంతో కుటుంబ సభ్యులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ బోయిన్ పల్లి ప్రధాన రహదారిపై బైఠాయించారు. రహదారి పొడవునా వాహనాలు నిలపడంతో అంబులెన్స్ బయటకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారిపై ధర్నా చేస్తున్న స్థానికులను పోలీసులు సర్ది చెప్పి పంపించి వేశారు. ఈ ఘటనపై తిరుమలగిరి పోలీసులు కేసు నమోదు చేశారు.

# తిరుమలలో టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనానికి 24 గంటలు

తిరుమలలో టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనానికి 24 గంటలు సమయం పడుతోంది. వైకుంఠ క్యూ కాంప్లెక్సులు, నారాయణగిరి షెడ్లు భక్తులతో నిండింది. శ్రీవారి దర్శనం కోసం శిలాతోరణం క్యూలైన్ వరకు భక్తులు వేచి ఉన్నారు. నిన్న శ్రీవారిని 89,404 మంది భక్తులు దర్శించుకున్నారు. శ్రీవారి హుండీ ఆదాయం రూ.4 కోట్లు వచ్చింది. శ్రీవారికి తలనీలాలు 44,234 మంది భక్తులు సమర్పించారు.

# పాలనలో అగ్రెసివ్ గా ప్రోగ్రెసివ్ గా ముందుకు పోతున్నాం

**పార్టీకి దిశా నిర్దేశం చేసిన టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జై తెలుగుదేశం అంటూ నినాదాలు ఇచ్చి ప్రసంగం ప్రారంభించిన సీఎం చంద్రబాబు**









అమరావతి తెలుగుదేశం పార్టీ రెండు రోజుల మహానాడు బుధవారం ప్రారంభం అయింది. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసారు.

చంద్రబాబు మాట్లాడుతూ వర్చువల్ మహానాడు కారణంగా వాహనాల హోరు తగ్గిందేమో కానీ... కార్యకర్తల్లో జోరు తగ్గలేదు. అన్ని క్లస్టర్లను అనుసంధానించి మహానాడును నిర్వహించుకుంటున్నాం. యుద్ధం వల్ల మహానాడును హైబ్రీడ్ పద్ధతిలో నిర్వహించుకుంటున్నాం. మీటింగ్ మోడల్ మారిందే తప్ప.. మహానాడు విధానం మారలేదు. అన్ని చర్చించుకుందాం, కూడు, గూడు నీడ లాంటి సంక్షేమ విధానాలతో టీడీపీ ఆవిర్భవించింది. విజన్ పాలిటిక్స్ కు రూపం టీడీపీ, తెలుగు జాతి పుట్టుక. జాతీయ జెండా దేశానికి గౌరవం, పసుపు జెండా తెలుగువారి గౌరవం, ఆత్మవిశ్వాసం, ప్రతీ ఒక్కరికీ తెలుగుదేశం జెండా చూస్తేనే నమ్మకం, భరోసా అని అన్నారు.

నాటికి నేటికి తెలుగుదేశం పార్టీపై ప్రజలకు ఆదరణ చెక్కు చెదరలేదు. 45 ఏళ్లుగా ప్రజా సమస్యల కోసం టీడీపీ పోరాటం చేస్తూనే ఉంది. దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు వచ్చినా ప్రజా పోరాటాలు ఆపలేదు. నరహంతకులు పీకలు కోస్తున్నా.. టీడీపీ కార్యకర్తలు తెలుగు దేశం జెండాను వీడలేదు. చంద్రయ్య లాంటి కార్యకర్తను నరుకుతున్నా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ నినదించి అమరుడయ్యారు. ఆయన స్ఫూర్తి కలకాలం నిలుస్తుంది. అక్రమంగా నన్ను జైల్లో పెట్టారు, లోకేష్ యువగళాన్ని అడ్డుకున్నారు. నేతల్ని అరెస్టు చేశారు. బాధితుల్నే నిందితులుగా చేశారు. అయినా టీడీపీ వెనకడుగు వేయలేదు. ప్రజాస్వామ్యం కోసం నిలిచింది. ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో కలిసి కూటమిగా ఏర్పడి రాష్ట్ర పునర్నిర్మాణం కోసం పనిచేస్తున్నాం. ప్రజలు ఆదరించి ఆశీర్వదించి రాష్ట్రాన్ని నిలబెట్టే బాధ్యత అప్పగించారు. పాలనలో అగ్రెసివ్ గా ప్రోగ్రెసివ్ గా ముందుకు వెళ్తున్నాం. వం వి ా ళా సాధికారిత కోసం, సామాజిక, ఆర్థిక రాజకీయ గౌరవం కోసం పనిచేస్తోంది. ఆస్తి హక్కు నుంచి నేడు తల్లికి వందనం వరకూ అనేక సంక్షేమ కార్యక్రమాలు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించంతో పాటు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు సాధించే వరకూ టీడీపీ వారి వెనుక ఉంటుందని అన్నారు.

## పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు



హైదరాబాద్ హైదరాబాద్లోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. కుత్బుల్లాపూర్, మియాపూర్, చందానగర్, లింగంపల్లి, గచ్చిబౌలి, మాదాపూర్, రాయదుర్గం, కూకట్పల్లి, జేఎన్టీయూ, నిజాంపేట, బాచుపల్లి తదితర ప్రాంతాల్లో వర్షం పడింది.

ఉమ్మడి మెదక్ జిల్లాలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వర్షం పడింది. కొల్చారం, వెల్దుర్తి, మండలాల్లో భారీ వర్షానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది. పలు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాల్లోధాన్యం తడిసిపోయింది. సంగారెడ్డిలో వర్షంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం వల్ల స్థానికుల ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు.

మహబూబ్నగర్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో వర్షానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

## హైదరాబాద్ రోడ్లపైకి మరో 60 కొత్త ఓలెక్ట్రా ఎలక్ట్రిక్ బస్సులు

**టీజీఎస్ఆర్టీసీ 500 బస్సుల ప్రాజెక్టు తుది దశ పూ**

**ర్తిరోజువారీ ప్రయాణికుల సంఖ్య 1.2 లక్షలకు చేరే అవకాశం**

**హైదరాబాద్‌లో గ్రీన్ మొబిలిటీకి మరో కీలక ముందడుగు**

హైదరాబాద్, మే 27హైదరాబాద్ నగరంలో పర్యావరణ హిత ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా మరో కీలక అడుగు పడింది. నగరంలో సుస్థిర పట్టణ రవాణా అభివృద్ధికి కట్టుబడి ఉన్న టీజీఎస్ఆర్టీసీ (ుఊాఖీఅ) 500 బస్సుల ప్రాజెక్టులో భాగంగా మరో 60 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు బుధవారం నగర రోడ్లపైకి రానున్నాయి.ఈవీ ట్రాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇఎఇజ ుతీజీనిబ ఖలబి. ఒబిట.) , టీజీఎస్ఆర్టీసీ సంయుక్త భాగస్వామ్యంతో, ప్రతిష్టాత్మకమైన టీజీఎస్ఆర్టీసీ 500 బస్సుల ప్రాజెక్టులో భాగంగా ఓలెక్ట్రా తయారు చేసిన 12 మీటర్ల లో-ఫ్లోర్ ఎలక్ట్రిక్ బస్సులను కూకట్‌పల్లి డిపోలో బుధవారం రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ , టిజిఎస్ఆర్టీసీ విసి, ఎండీ నాగిరెడ్డి, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభించనున్నారు. ఈ కొత్త బస్సుల చేరికతో టీజీఎస్ఆర్టీసీ 500 బస్సుల ప్రాజెక్టు విజయవంతమైంది. ఇది హైదరాబాద్ నగరంలో పర్యావరణ అనుకూల ప్రజా రవాణా వ్యవస్థ అభివృద్ధికి ఒక కీలక మైలురాయిగా నిలవనుంది.టీజీఎస్ఆర్టీసీ 500 బస్సుల ప్రాజెక్టు కింద మొత్తం 450 నాన్-ఏసీ మరియు 50 ఏసీ లో-ఫ్లోర్ ఎలక్ట్రిక్ సిటీ బస్సులు హైదరాబాద్ నగర ప్రజా రవాణా సేవలను బలోపేతానికి ప్రవేశ పెడుతున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టు కింద కంటోన్మెంట్ (సీఎన్‌టీ), హెచ్ సీయూ (ఊఅజ), మియాపూర్, హయత్‌నగర్, రాణిగంజ్ డిపోల నుంచి 440 ఎలక్ట్రిక్ బస్సులు విజయవంతంగా సేవలందిస్తున్నాయి. ఇప్పుడు కూకట్‌పల్లి డిపో నుంచి చివరి దశలో 60 బస్సులు చేరడంతో మొత్తం 500 ఎలక్ట్రిక్ బస్సులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్నాయి.ఈ ఎలక్ట్రిక్ బస్సులకు ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. సౌకర్యవంతమైన ప్రయాణం, విశ్వసనీయ సేవలు, పర్యావరణహిత లక్షణాల కారణంగా ప్రజలు వీటిని అధికంగా వినియోగించి ఆదరిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో రోజుకు సుమారు ఒక లక్ష మంది ప్రయాణికులు ఈ ఎలక్ట్రిక్ బస్సులను ఉపయోగిస్తున్నారు. కొత్తగా 60 బస్సులు చేరడంతో రోజువారీ ప్రయాణికుల సంఖ్య 1.2 లక్షలకు పెరిగే అవకాశం ఉందని అంచనా .ఓలెక్ట్రా ఎలక్ట్రిక్ బస్సులు ప్రయాణికులు సులభంగా ఎక్కేందుకు, దిగేందుకు అనువైన లో-ఫ్లోర్ డిజైన్, విశాలమైన, సౌకర్యవంతమైన సీటింగ్, పూర్తిగా పర్యావరణహిత జీరో ఎమిషన్ టెక్నాలజీ, శబ్ద కాలుష్యాన్ని తగ్గించే ఆధునిక వ్యవస్థ, అత్యాధునిక భద్రతా సదుపాయాలు , నగర ప్రయాణాలకు అనువైన సాఫ్ట్ మరియు సౌకర్యవంతమైన రైడింగ్ అనుభవం కలిగి ఉన్నాయి. టీజీఎస్ఆర్టీసీ , ఈవీ ట్రాన్స్ సంస్థలు సంయుక్తంగా అమలు చేసిన ఈ 500 బస్సుల ప్రాజెక్టు, హైదరాబాద్ నగరంలో గ్రీన్ మొబిలిటీ ప్రోత్సాహానికి, ప్రపంచ స్థాయి ప్రజా రవాణా సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ ప్రాజెక్టు ద్వారా నగర కాలుష్యం తగ్గడం, ప్రజా రవాణా సేవల ప్రాప్తి పెరగడం, అలాగే పెద్ద స్థాయిలో ఎలక్ట్రిక్ మొబిలిటీ వినియోగం పెరగడం వంటి ప్రయోజనాలు నగరానికి లభించనున్నాయి.

## వివాహేతర సంబంధం నేపథ్యంలో కన్న కొడుకుల హత్య తల్లికి జీవిత ఖైదు



చిత్తూరు జిల్లా రామకుప్పంలో కసాయి తల్లికి కఠినమైన శిక్షనే పడింది. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న ఇద్దరు కన్న కొడుకులను చంపిన తల్లికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. 2017 సెప్టెంబర్ 9న రామకుప్పం మండలం కవ్వంపల్లిలో జరిగిన ఘటనకు 9 ఏళ్ల తర్వాత తీర్పు వెలువడింది. 6 ఏళ్లు, 3 ఏళ్ల ఇద్దరు కొడుకులను హత్య చేసిన తల్లి పవిత్ర జీవిత ఖైదిగా మారింది. వివరాల్లోకి వెళితే.. చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం కవ్వంపల్లికి చెందిన సి.వేమారెడ్డి, సి.పవిత్ర దంపతులకు పెళ్ళై ఇద్దరు పిల్లలు ఉన్నారు. వేమారెడ్డి ఇంటి లో ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్న వేమన్నతో పవిత్ర సన్నిహితంగా మెలుగుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో పవిత్ర ట్రాక్టర్ డ్రైవర్ వేమన్న మధ్య రిలేషన్షిప్ ఏర్పడింది. ఇద్దరి మధ్య బంధం విడదీయరానిదిగా మారింది. పవిత్ర వేమన్నతో కలిసి ఉండాలని భావించింది. ఇంటిని విడిచి ట్రాక్టర్ డ్రైవర్ వేమన్న వెంట తిరుమలకు వెళ్ళిపోయిన పవిత్రను తిరిగి ఇంటికి పిలిపించిన పెద్దలు సర్ది చెప్పి అప్పట్లో పంచాయితీ చేశారు. సంసారంలో సర్దుకుపోవాలని చెప్పారు. దీంతో పవిత్ర భర్త ఇంటికి చేరగా ప్రియుడు వేమన్న బెంగుళూరుకు వెళ్ళిపోయి అక్కడ ఉద్యోగం చేసుకుంటూ ఉండిపోయాడు.

అప్పుడప్పుడు కవ్వంపల్లికి వస్తున్న వేమన్నతో పవిత్ర కలుస్తూ వచ్చింది. ఈ క్రమంలోనే పవిత్ర ఇద్దరు పిల్లలు వేమన్న తో రిలేషన్షిప్ కంటిన్యూ చేసేందుకు అడ్డుగా ఉన్నారని బావించింది. ఇద్దరు పిల్లలను చంపేసి వేరే జీవితం మొదలు పెట్టాలని అనుకొని ప్లాన్ చేసి అమలు చేసారు. ఇద్దరూ కలిసి దారుణానికి ఒడిగట్టారు. ఈ మేరకు 2017 సెప్టెంబర్ 9న అంగన్వాడీ సెంటర్ లో ఉన్న ఇద్దరు పిల్లలను ఇంటికి తీసుకొచ్చారు. ఈ మేరకు పవిత్ర తన ఇద్దరు పిల్లల గొంతుకు నైలాన్ తాడును బిగించి ఫ్యాన్ కి ఉరి వేసి అతి దారుణంగా చంపేసింది. అనంతరం చనిపోయిన ఇద్దరు పిల్లలను మంచం మీద ఉంచి ఇంటిలో ఉన్న రూ. 3వేలు తీసుకుని వేమన్న వెంట పవిత్ర వెళ్లిపోయింది.

ఇంటికి వచ్చిన పవిత్ర భర్త వేమారెడ్డి ఇంటిలోని ఒక రూమ్ లో విగత జీవులై పడిఉండడంతో రామకుప్పం పోలీసులకు ఫిర్యాదు చేసాడు. ఈ మేరకు ఘటన స్థలానికి చేరుకున్న అప్పటి రామకుప్పం ఎస్.ఐ సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. క్రైమ్ నెంబర్ 45/2017 ఒ/ావఇ 174 అఖీఖఅ కింద కేసు నమోదు చేసిన పోలీసులు ఆధారాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగం గానే 2017 సెప్టెంబర్ 13న రామకుప్పం పోలీస్ స్టేషన్ లో లొంగిపోయిన పవిత్ర, వేమన్న లు నేరాన్ని అంగీకరించారు. 174 అఖీఖఅ కింద నమోదు చేసిన కేసును 302 తీ/వి 34 ఎఖఅ, ావఇ. 109 జీనిట 120 (ఎ) ఎఖఅ కింద మార్చారు. అప్పటి కుప్పం ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ఇన్వెస్టిగేషన్ అధికారిగా కేసు దర్యాప్తు పూర్తి చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేసారు. అప్పట్లో అరెస్ట్ అయి రిమాండ్ కు వెళ్లిన పవిత్ర, వేమన్న కేసులో ఎట్టకేలకు దాదాపు 9 ఏళ్ల తర్వాత తీర్పు వెళ్లడైంది.

మంగళవారం చిత్తూరు జిల్లా 9వ అదనపు కోర్టు కేసు విచారణ ముగించి తీర్పును ప్రకటించింది. సొంత కొడుకులను హత్య చేసిన నేరాన్ని ఆధారాలతో రుజువు చేయడంతో కేసులో ం1గా ఉన్న సి.పవిత్ర కు జీవితకాల కారాగార శిక్షతో పాటు రూ.1,000 జరిమానాను కోర్టు విధించింది. జరిమానా కట్టలేని పక్షంలో మరో మూడు నెలలు అదనంగా జైలు శిక్ష అనుభవించాలని తీర్పును వెలువరించింది. ఈ కేసులో ం2 గా వేమ్మన్నను నిర్దోషి గా తేల్చింది. విడుదల చేయాలని న్యాయమూర్తి తీర్పునివ్వడంతో 25 ఏళ్ల పవిత్ర జైలు పాలైంది.

కేసులో ముద్దాయికి శిక్ష పడటంలో కృషి చేసిన అప్పటి రామకుప్పం ఎస్.ఐ. సురేష్ బాబు, కుప్పం ఇన్స్పెక్టర్ ఎం.రాజశేఖర్, అడిషనల్ పి.పి శరవణ కుమార్, కోర్టుకు సాక్షాలను సకాలంలో హాజరు పరచిన కోర్ట్ కానిస్టేబుల్ కార్తీక, ఖాదర్, కోర్టు మానిటరింగ్ సెల్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ మనోహర్ లను చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడి అభినందించారు.

## మహిళలకు ఆత్మస్థైర్యం ఇచ్చిన పార్టీ టీడీపీ

మంగళగిరి మహిళలను గౌరవించడం, మహిళలకు అవకాశం కల్పించడం, మహిళలకు ఆత్మస్థైర్యం ఇచ్చిన పార్టీ మన తెలుగు దేశం పార్టీ అని టీడీపీ పొలిట్ బ్యూరో మెంబర్ గంట్యాడ శ్రీదేవి అన్నారు. పార్టీ మహానాడు లో మహిళా సాధికారతపై ఆమె మాట్లాడారు.

శ్రీదేవి మాట్లాడుతూ మహిళ అంటే ఒక వ్యక్తి కాదు, ఒక శక్తి, కుటుంబానికి ధైర్యం, సమాజానికి స్ఫూర్తి అని నమ్మింది మన తెలుగు దేశం పార్టీనే. మహిళా సాధికారతను మాటల్లో కాకుండా చేతల్లో చూపించిన ఘనత తెలుగుదేశం పార్టీదే. మహిళా సాధికారికతకు నిలుతద్దం మన సీఎం చంద్రబాబు నాయుడు. దానికి నిదర్శనం ఒక సామాన్యురాలనైన నాకు వారు రాజకీయంగా కల్పించిన అవకాశాలే. తిరుపతిలో తొలిసారిగా మహిళా యూనివర్శిటీ.. పద్మావతి యూనివర్శిటీని స్థాపించి, మహిళల ఉన్నత చదువులకు కృషిచేసిన వ్యక్తి మన అన్న నందమూరి తారక రామారావు. మహిళలకు సమాన ఆస్తి హక్కును కల్పించిన మహోన్నతుడు మన అన్న ఎన్టీఆర్. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 9 శాతం రిజర్వేషన్లు కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్. వితంతువులకు ఆర్థిక భద్రత కల్పించే పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టింది ఎన్టీఆర్. 0

# అంత్య పుష్కరాల్లో పాల్గొన్న బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతులు - ఘనంగా స్వాగతం పలికిన ప్రభుత్వ యంత్రాంగం





**జహీరాబాద్ మే 27 ప్రజాబలం ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం లో నిర్వహిస్తున్న సరస్వతి అంత్య పుష్కరాలు భక్తిజన సందోహంతో కొనసాగుతున్నాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.
అంత్య పుష్కరాల్లో భాగంగా మంగళవారం సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్‌కు చెందిన శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు, తెలుగు రాష్ట్రాల మహామండలేశ్వర్ శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్, సిద్దేశ్వరానందగిరి మహారాజ్ త్రివేణి సంగమం వద్ద వైభవంగా గంగా హారతి నిర్వహించారు.
బుధవారం ఉదయం వేద పండితులు, దేవస్థాన అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పుష్కర స్నానం ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారి దర్శనం చేసుకుని మహా మంగళహారతి నిర్వహించారు.
ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు, ఆలయ అర్చకులు, పుష్కరాల ప్రత్యేక అధికారులు పీఠాధిపతులను శాలువాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వాదాలు పొందారు. పుష్కరాల నిర్వహణలో అధికారులు చేస్తున్న సేవలను పీఠాధిపతులు అభినందించారు.
వారి వెంట అడిషనల్ కమిషనర్ జ్యోతి, ఆర్‌జేసీ రామకృష్ణారావు, కార్యనిర్వహణ అధికారి మహేష్, దేవస్థాన చైర్మన్ ఉన్నారు.

## మాదకద్రవ్యాల నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు : జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు







బుధవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి తో కలిసి నార్కోటిక్ మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నియంత్రణ, రోడ్డు భద్రత అంశాలపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిషేధిత మాదకద్రవ్యాల సరఫరా, క్రయవిక్రయాలపై పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా జిల్లా, రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, అనుమానిత ప్రాంతాలు, దుకాణాలు, గోదాములు, రహదారుల వద్ద పోలీసు జాగిలాలతో నిరంతరం తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.
పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాల విక్రయాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు.
మాదకద్రవ్యాలపై సమాచారం అందించేందుకు ప్రజలు డ్రగ్స్ ఇన్ఫర్మేషన్ టోల్ ఫ్రీ నెంబర్‌ను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.
ఎక్కడైనా మాదకద్రవ్యాల విక్రయాలు, రవాణా, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేసిన డ్రగ్స్ ఇన్ఫర్మేషన్ టోల్ ఫ్రీ నెంబర్ -- 1908 కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.
మాదకద్రవ్యాలకు బానిసైన వ్యక్తులను గుర్తించి వారికి సరైన కౌన్సెలింగ్ అందించడంతో పాటు ములుగు ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డి-అడిక్షన్ సెంటర్‌కు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. కుటుంబ సభ్యులు కూడా బాధితులను పునరావాసం దిశగా ప్రోత్సహించాలని సూచించారు.
రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో తరచుగా ప్రమాదాలు జరిగే ప్రమాదకర ప్రాంతాలు, మూల మలుపులను 'బ్లైండ్ స్పాట్స్'గా గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.
కనీసం రెండు సార్లు ప్రమాదాలు జరిగిన ప్రాంతాల వివరాలతో కూడిన పూర్తి బ్లైండ్ స్పాట్స్ వివరాలు సిద్ధం చేసి ఆయా ప్రాంతాలు జాతీయ రహదారులు, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖలకు పంపించాలని సూచించారు.
ప్రమాదకర ప్రాంతాల్లో అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం,రక్షణ కోసం భద్రతా కంబాలు ఏర్పాటు చేయడం,రాత్రి వేళల్లో స్పష్టంగా కనిపించేలా బ్లింకర్, వార్నింగ్ లైట్లు అమర్చడం, వాహనదారులను అప్రమత్తం చేసేలా హెచ్చరిక సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.
ఇప్పటికే నాలుగు నుండి ఆరు సార్లు ప్రమాదాలు జరిగిన ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజలకు రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించాలని తెలిపారు.
హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్డీఓ ప్రతాప్, వరంగల్ నార్కోటిక్ ఈగల్ విభాగం డీఎస్పీ రమేష్ కుమార్, డీఈఓ సిద్ధార్థ రెడ్డి, ఐటీడీఏ డీడీ జనార్ధన్, రవాణా శాఖ అధికారులు, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ నియోజకవర్గం లో భారీ వర్షం వాగులో చిక్కుకుపోయిన వ్యక్తిని కాపాడిన గ్రామస్తులు






**జహీరాబాద్, మే 27 ప్రజాబలం ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో అర్థరాత్రి కురిసిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. భారీ వర్షాలతో పాటు గంటకు 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు,తీవ్రమైన ఉరుములు-మెరుపులు సంభవించాయి.జిల్లాలోని న్యాలకల్ మండలంలో 7.35 సెం.మీ అత్యధిక వర్షపాతం నమోదైంది. ఝరాసంగం మండలం ప్యారవరం గ్రామంలో బీహార్ కు చెందిన తులసి రామ్ అనే వ్యక్తి ఉదయం కాలకృత్యాలు కోసం వెళ్లగా ఒక్కసారిగా వాగు రావడంతో మధ్యలో చిక్కుకుపోయాడు. గమనించిన గ్రామస్తులు నిచ్చెన సహాయంతో వ్యక్తిని కాపాడారు. ఝరాసంగం కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థానం వద్ద వాలాద్రి పొంగింది.
జహీరాబాద్ పట్టణంలోని పలు కాలనీలలో భారీ వర్షంతో కరెంటు స్తంభాలు విరిగిపడి విద్యుత్ అంతరాయం ఏర్పడింది. నియోజకవర్గంలో మామిడి కాయలు రాలిపోగా, అరటి తోటల్లో చెట్లు విరిగిపడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. కూరగాయలు వేసిన రైతులకు పూర్తిగా నష్టం వాటిలే అవకాశం ఉంది. పొలాలకు వెళ్లే రైతులు, మేకల కాపర్లు, జాగ్రత్త వహించాలని అధికారులు సూచించారు.

## మీ బ్యాంక్ ఖాతాకు నామినీ' ఉన్నారా మీ కుటుంబ ఆర్థిక భద్రత మీ చేతుల్లోనే!




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 27 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** ఆర్థిక క్రమశిక్షణ అంటే కేవలం డబ్బు దాచుకోవడం మాత్రమే కాదు, ఆ డబ్బు మన తర్వాత మన కుటుంబానికి సులభంగా అందేలా చూడటం కూడా,అందుకే (ఆర్.బి.ఐ )ఇప్పుడు నామినేషన్ ప్రక్రియను మరింత సరళతరం మరియు తప్పనిసరి చేసింది,ముఖ్యమైన (ఆర్.బి.ఐ ) అప్‌డేట్స్ (2025--26)నలుగురు నామినీలు:ఇప్పుడు ఒకే ఖాతాకు గరిష్టంగా నలుగురు (4) నామినీలను నియమించుకోవచ్చు, (గతంలో ఒకరికే మాత్రమే అవకాశం ఉండేది.)వాటా నిర్ణయం (షేర్ %):నలుగురు నామినీలకు ఎంత శాతం చొప్పున వాటా ఇవ్వాలనేది మీరు నిర్ణయించుకోవచ్చు.
ఈ విషయాన్ని ధన్ ఫౌండేషన్ (సిఎఫ్ఎల్ ) కోఆర్డినేటర్ సంపూర్ణ మేడమ్, మరియు అసోసియేట్ స్వప్న, తెలియజేశారు.

## మోహినీ రూపంలో మురిపించిన శ్రీ గోవిందరాజస్వామి సమ్మోహన అవతారంలో భక్తులకు అభయప్రదానం చేసిన గోవిందుడు

తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో ఐదవ రోజైన బుధవారం ఉదయం శ్రీ గోవిందరాజస్వామివారు పల్లకిపై మోహినీ అవతారంలో విహరించి భక్తులను కటాక్షించారు. చెక్కభజనలు, కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ పల్లకీ ఉత్సవం భక్తి పారవశ్యంతో సాగింది. గోవింద నామస్మరణలతో మారుమోగిన మాడవీధుల్లో భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారి దివ్య మంగళ రూపాన్ని దర్శించుకున్నారు.
అమృతాన్ని ప్రసాదించిన మోహినీ అవతారం
సురులను రక్షించి ధర్మాన్ని స్థాపించిన శ్రీహరిమోహినీ అవతార వృత్తాంతం భాగవతంలో అత్యంత రమణీయంగా వర్ణించబడింది. అమృతం కోసం సురాసురులు క్షీరసాగర మథనం చేయగా, అమృత విభజనలో కలహం చెలరేగింది. అప్పుడు శ్రీమహావిష్ణువు మోహినీ రూపంలో అవతరించి అసురులను సమ్మోహితులను చేసి దేవతలకు అమృతాన్ని అందించాడు. ధర్మరక్షణ కోసం దివ్య మాయారూపంలో అవతరించిన శ్రీహరి, ఈ మోహినీ అవతారంతో భక్తులకు లోకక్షేమ సందేశాన్ని అందించారు.స్నపన తిరుమంజనంలో ఆధ్యాత్మిక వైభవంఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేసి విశేష పూజలు నిర్వహించారు.

## ఆదర్శమూర్తి ఎన్టీఆర్ ఎమ్మెల్యే ఆరికెపూడి

హైదరాబాద్ ఎన్టీఆర్ ఆశయాలు, విలువలే తన రాజకీయ ప్రస్థానానికి దిక్సూచి అని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పిస్తూ.. రాజకీయాల్లో తనకు ఓనమాలు నేర్పిన ఆదర్శమూర్తి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహానాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితోనే తాను హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ఎదిగి, శేరిలింగంపల్లిని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు తెలిపారు. తెలుగు జాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ కీర్తి చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.

# బాల్య వివాహాలను అరికడితేనే బాలికల భవిష్యత్తుకు భరోసా

**మనమంతా కలిసి బాల్య వివాహ రహిత ములుగు జిల్లాగా తీర్చిద్దాలి**

**ప్రతి వివాహం ముందు వయస్సు నిర్ధారణ తప్పనిసరి**

**బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ సహకరించాలి**

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 27 2026 ములుగు**99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో "బాల్య వివాహం -- బతుకు ఆగం" నినాదంతో బాల్య వివాహాల నిర్మూలనపై బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన సదస్సు





కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సామాజిక దురాచారమని పేర్కొన్నారు. బాల్య వివాహాల వల్ల బాలికలు విద్య, ఆరోగ్యం, హక్కులు, స్వేచ్ఛను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఆడపిల్లలకు సురక్షితమైన బాల్యాన్ని అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

బాల్య వివాహాల సమాచారం ముందుగా తెలిసే అవకాశం పురోహితులు, ఖాజీలు, పాస్టర్లు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లకు ఎక్కువగా ఉంటుందని, వారు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి బాల్య వివాహాలను అడ్డుకోవాలని సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో సమాచారం ముందుగానే తెలిసే అవకాశం ఉన్నందున ప్రజల సహకారం ఉంటే జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి బాల్య వివాహాల నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

బాలికల చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని, చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల ఆరోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనలో అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, గ్రామస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ చైర్పర్సన్ చింత నిప్పుల చంద్రకళ మాట్లాడుతూ బాల్య వివాహాలు ఆడపిల్లల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయని, సమాజం మొత్తం కలిసికట్టుగా పనిచేసి బాల్య వివాహాలు లేని ములుగు జిల్లాను నిర్మించాలని కోరారు.

జిల్లా సంక్షేమ అధికారిణి ఈ.పి. ప్రేమలత మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే సామాజిక, ఆరోగ్య, కుటుంబ పరమైన దుష్ప్రభావాలను వివరించారు. బాల్య వివాహాలు ఒక్క వర్గానికే పరిమితం కావని, అన్ని వర్గాల్లోనూ జరుగుతున్నాయని పేర్కొన్నారు. బాల్య వివాహాల నిర్మూలనలో వయస్సు నిర్ధారణ అత్యంత కీలకమని, వివాహాల నిర్వహణకు ముందు వయస్సు నిర్ధారణ పత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు.

అంతకుముందు జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె. ఓంకార్ బాల్య వివాహ నిరోధక చట్టం--2006పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు నిర్వహించినట్లయితే ఎవరికి ఎలాంటి శిక్షలు ఉంటాయో, బాల్య వివాహ నిరోధక అధికారుల బాధ్యతలు, చట్టపరమైన నిబంధనలు తదితర అంశాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ వైస్ చైర్పర్సన్ ఆసియా షాహిన్, సిడిపిఓ కె. శిరీష, సూపర్వైజర్లు, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ రమాదేవి, సఖి కేంద్రం సెంటర్ అడ్మిన్ లావణ్య, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ నరేష్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, సఖి, డిహెచ్ఈడబ్ల్యూ సిబ్బంది,ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్, గోవిందరావుపేట మండలాలకు చెందిన పురోహితులు, ఖాజీలు, పాస్టర్లు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లు, బ్యాండ్ మేళం నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వయోవృద్ధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ప్రదేశాల్లో మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించాలి

**మహిళల భద్రతకు పోష్ చట్టం కీలకం**

**మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామ్‌చంద్రన్**

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా "మహిళా భద్రత -- రక్షణ వారోత్సవాలు" సందర్భంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యా ఎస్లయ భవనంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "పోష్ చట్టం (POSH Act)" పై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామ్‌చంద్రన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.




ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగ ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులను నివారించడం ప్రతి సంస్థ యొక్క ముఖ్య బాధ్యత అని తెలిపారు. మహిళలకు సురక్షితమైన, గౌరవప్రదమైన మరియు సమానత్వంతో కూడిన పని వాతావరణం కల్పించేందుకు "ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హరాస్మెంట్ ఎట్ వర్క్‌ప్లేస్ యాక్ట్ -- 2013 (POSH Act)" కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రతి కార్యాలయంలో అంతర్గత ఫిర్యాదు కమిటీ (ICC) ఏర్పాటు చేయడం తప్పనిసరి అని వివరించి, మహిళలు ఎదుర్కొనే సమస్యలపై నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళల ఫిర్యాదులను గోప్యంగా పరిష్కరించే విధంగా కమిటీ పనిచేస్తుందని, చట్టం మహిళలకు పూర్తి రక్షణ కల్పిస్తుందని తెలిపారు.

ఉద్యోగ ప్రదేశాలలో ఉద్యోగులు పరస్పర గౌరవం, క్రమశిక్షణ మరియు సమానత్వం పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన పని వాతావరణం ఏర్పడుతుందని ఆమె పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్‌సిపీసీఆర్ కమిషన్ సభ్యులు చందన, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి శారద, బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ తిరుమల దేవి, కుత్బులాపూర్ ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సీడీపీఓ రేణుక, ఆల్వాల్ ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సీడీపీఓ స్వాతి గారు, జిల్లా అధికారులు, డీసీపీయూ టీమ్ సభ్యులు, సఖి టీమ్ సభ్యులు, సూపర్వైజర్లు, మహిళా ఉద్యోగులు, రిసోర్స్ పర్సన్స్ గోపీకృష్ణ, స్వాతి మహంతి, కృష్ణ మరియు ఇతర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

**కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలి**

**జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు**

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 27 2026 ములుగు**బుధవారం ములుగు మండలం ఇంచర్ల గ్రామంలోని పి.ఏ.సి.ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి తో కలిసి పరిశీలించారు.



ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న ధాన్యం సేకరణ ప్రక్రియ, రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం తూకం విధానం, తేమ శాతం నమోదు,



రికార్డుల నిర్వహణ, ధాన్యం నిల్వ విధానం తదితర అంశాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు తాగునీరు, నీడ, వంటి మౌలిక సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యం చోటు చేసుకోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాల ప్రకారం వేగంగా కొనుగోలు చేసి, కొనుగోలు అనంతరం ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాల్లో తగిన టార్పాలిన్లు, కవర్లు సిద్ధంగా ఉంచాలని, ధాన్యం తడవకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షం కారణంగా రైతులు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, రైతులకు డబ్బుల చెల్లింపులు సమయానికి జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు ఎటువంటి మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం క్రిష్ణవేణి,సంబంధిత శాఖల అధికారులు, పి.ఏ.సి.ఎస్ ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, కొనుగోలు కేంద్ర సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 104 ఫార్మసిస్టులు ల్యాబ్ టెక్నీషియన్లు వేతనాలు చెల్లింపుకు వినతిపత్రం అందజేత....



**నాగర్ కర్నూల్ ప్రజాబలం ప్రతినిధి:**ఆరోగ్య శాఖలో 104 నిర్దిష్ట దిన ఆరోగ్య వైద్య సేవలు పథకం కింద పనిచేస్తున్న ఫార్మసిస్టులు ల్యాబ్ టెక్నీషియన్లకు గత 12 నెలల నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం ఆరోగ్య సిబ్బందికి వేతనాలు చెల్లించడం లేదని,త్వరగా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అజీమ్ గారికి బుధవారం నాడు వినతి పత్రాన్ని ఆరోగ్య సిబ్బంది అందజేశారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా గత 12 నెలలగా కాలం నుండి వేతనాలు లేక 104 సిబ్బంది కుటుంబ పోషణ, తీవ్రమైన ఆర్థిక భారం పడుతుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి 104 ఆరోగ్య సిబ్బంది కుటుంబాలను ఆదుకోవాలని వినతిపత్రంలో కోరారు. గత 18 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ ఉన్నామని, కరోనా సమయంలో 104 సిబ్బంది యొక్క సేవలను విశిష్టంగా వినియోగించామని అన్నారు. కరోనా సమయంలో ప్రాణాపాస్థితిలో రోగులకు మరియు ప్రస్తుతం రోగులకు విశేష సేవలు అందించి రాష్ట్ర ప్రభుత్వం సూచించిన నిర్దిష్ట సేవలను కొనసాగిస్తున్న వేతనాలు చెల్లించకపోవడం తీవ్రమైన ఆవేదనకు గురి చేసినట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే వేతనాలు చెల్లించి కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు. గత 4 నెలలుగా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో రోగులకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో 104 ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ల సంఘం జిల్లా అధ్యక్షులు కే.రమేష్, ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి,సభ్యులు వై. వినోద్ కుమార్,యాదగిరి,గోవర్ధన్, శ్రీనివాసులు,మహేందర్ నాథ్,సురేష్,రాజశేఖర్, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సన గారి కొండల్ రెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి మే 27 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** వికారాబాద్ జిల్లా ప్రజలకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సన గారి కొండల్ రెడ్డి దేవునికి బహు ప్రియమైన ఇబ్రహీం ముకు లేక లేక కలిగిన కుమారుడు ఇస్మాయిల్ ను దేవుడు పరీక్షించాలని బలిగా అడిగాడు అది అంగీకరించిన ఇబ్రహీం తన కుమారుని బలి అర్పిస్తుండగా అదే సమయంలో ఇస్మాయిల్ కు బదులుగా గొర్రె పిల్ల రావడం ఇబ్రహీం విశ్వాసం దేవుడు మెచ్చుకొని ఆనాటి నుండి బక్రీద్ పండుగ ముస్లిం సహోదరులు ఘనంగా జరుపు కుంటున్నారు కాబట్టి వికారాబాద్ జిల్లా మైనారిటీ సహోదరులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా బక్రీద్ పండుగ సంతోషంగా జరుపుకోవాలనిశుభాకాంక్షలు తెలియపరుస్తున్నాను అని మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సన గారి కొండల్ రెడ్డి తెలిపారు

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు సమ న్యాయం, నీలం మధు

### మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమితులైన చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేత

### శ్వేతను శాలువాతో సత్కరించి అభినందించిన కాంగ్రెస్ నేత నీలం మధు

ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 27 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వంగా అన్ని వర్గాలకూ సమ న్యాయం చేస్తోందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు, ముదిరాజ్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వీరనారి, బహుజన ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ, వారసత్వాన్ని గౌరవిస్తూఆమె మనవరాలు చిట్యాల శ్వేతను,రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగానియమించడం పట్ల ఆయన హర్షంవ్యక్తం చేశారు. ఈనేపథ్యంలో,నూతనంగా నియమితులైన మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత,బుధవారం చిట్కుల్, లోని ఆయన కార్యాలయంలో నీలం మధు,ముదిరాజ్ను





మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి, మిఠాయి తినిపించి నీలం మధు ఘనంగా సత్కరించి అభినందించారు, అనంత్రంనీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరులకుటుంబాలకుసాయుధ పోరాట యోధులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందనికొనియాడారు గతంలోఇచ్చిన మాట ప్రకారం.. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ, కుటుంబానికి సముచిత స్థానం కల్పిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేడు చిట్యాల శ్వేతను మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని కొనియాడారు. ఇది బహుజన వర్గాలకు, ముఖ్యంగా రజక సామాజిక వర్గానికి దక్కిన గౌరవంగా అభిప్రాయపడ్డారు.

అనంతరం చిట్యాల శ్వేత మాట్లాడుతూ,తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతాయుతమైన పదవిని అప్పగించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు చిట్యాల శ్వేత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనను అభినందించిన నీలం మధు ముదిరాజ్కు కృతజ్ఞతలు తెలుపుతూ చాకలి ఐలమ్మ ఆశయాలకు అనుగుణంగా గతంలో చిట్కుల్ లో ఏర్పాటు చేసిన ఐలమ్మ, కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆమె గుర్తుచేసుకున్నారు, రాష్ట్రంలో మహిళల భద్రత, హక్కుల పరిరక్షణకు వారి సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానన స్పష్టం చేశారు..

## వికారాబాద్ జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ యాదవ్



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి మే 27 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం వికారాబాద్ జిల్లా ప్రజలకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపిన మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ యాదవ్ తెలిపారు దేవునికి బహు ప్రియమైన ఇబ్రహీం ముకు లేక లేక కలిగిన కుమారుడు ఇస్మాయిల్ ను దేవుడు పరీక్షించాలని బలిగా అడిగాడు అది అంగీకరించిన ఇబ్రహీం తన కుమారుని బలి అర్పిస్తుండగా అదే సమయంలో ఇస్మాయిల్ కు బదులుగా గొర్రె పిల్ల రావడం ఇబ్రహీం విశ్వాసం దేవుడు మెచ్చుకొని ఆనాటి నుండి బక్రీద్ పండుగ ముస్లిం సహోదరులు ఘనంగా జరుపు కుంటున్నారు కాబట్టి వికారాబాద్ జిల్లా మైనారిటీ సహోదరులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా బక్రీద్ పండుగ సంతోషంగా జరుపుకోవాలనిశుభాకాంక్షలు తెలియపరుస్తున్నాను అని మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ యాదవ్ తెలిపారు



ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:ఉట్నూర్ రెవెన్యూ డివిజనల్ అధికారిగా మోహన్ సింగ్ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ రెవెన్యూ శాఖ కార్యకలాపాలను పారదర్శకంగా నిర్వహించాలని సూచించి శుభాకాంక్షలు తెలిపారు.

## వికారాబాద్ జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ గౌసో ద్దీన్



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి మే 27 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం వికారాబాద్ జిల్లా ప్రజలకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ గౌసో దిన్ తెలిపారు దేవునికి బహు ప్రియమైన ఇబ్రహీం ముకు లేక లేక కలిగిన కుమారుడు ఇస్మాయిల్ ను దేవుడు పరీక్షించాలని బలిగా అడిగాడు అది అంగీకరించిన ఇబ్రహీం తన కుమారుని బలి అర్పిస్తుండగా అదే సమయంలో ఇస్మాయిల్ కు బదులుగా గొర్రె పిల్ల రావడం ఇబ్రహీం విశ్వాసం దేవుడు మెచ్చుకొని ఆనాటి నుండి బక్రీద్ పండుగ ముస్లిం సహోదరులు ఘనంగా జరుపు కుంటున్నారు కాబట్టి వికారాబాద్ జిల్లా మైనారిటీ సహోదరులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా బక్రీద్ పండుగ సంతోషంగా జరుపుకోవాలనిశుభాకాంక్షలు తెలియపరుస్తున్నాను అని మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ గౌసోద్దీన్ తెలిపారు

## వికారాబాద్ జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన పట్లూర్ మాజీ సర్పంచ్ దేవర దేశి ఇందిరా అశోక్



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి మే 27 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం వికారాబాద్ జిల్లా ప్రజలకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపిన పట్లూర్ మాజీ సర్పంచ్ దేవర దేశి ఇందిరా అశోక్ తెలిపారు దేవునికి బహు ప్రియమైన ఇబ్రహీం ముకు లేక లేక కలిగిన కుమారుడు ఇస్మాయిల్ ను దేవుడు పరీక్షించాలని బలిగా అడిగాడు అది అంగీకరించిన ఇబ్రహీం తన కుమారుని బలి అర్పిస్తుండగా అదే సమయంలో ఇస్మాయిల్ కు బదులుగా గొర్రె పిల్ల రావడం ఇబ్రహీం విశ్వాసం దేవుడు మెచ్చుకొని ఆనాటి నుండి బక్రీద్ పండుగ ముస్లిం సహోదరులు ఘనంగా జరుపు కుంటున్నారు కాబట్టి వికారాబాద్ జిల్లా మైనారిటీ సహోదరులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా బక్రీద్ పండుగ సంతోషంగా జరుపుకోవాలనిశుభాకాంక్షలు తెలియపరుస్తున్నాను అని పట్లూర్ మాజీ సర్పంచ్ దేవర దేశి ఇందిరా అశోక్ తెలిపారు

## ఐఎంఎస్ భవన పనుల్లో వేగం పెంచాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనుల పరిశీలన




రాజన్న సిరిసిల్ల జిల్లా, మే – 27 ( ప్రజాబలం ప్రతినిధి)జిల్లా ఇందిరా మహిళా శక్తి (ఐఎంఎస్) భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మెడికల్ కళాశాల సమీపంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి (ఐఎంఎస్) భవన నిర్మాణ పనులను బుధవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు.



అన్ని గదులు పరిశీలించి.. ఎప్పటిలోగా పూర్తి అవుతాయో ఆరా తీశారు. పనుల పురోగతిని నిత్యం పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. భవన పనులను వచ్చే నెల జూన్ 10వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

పరిశీలనలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, తహసీల్దార్ మహేష్ కుమార్, పీఆర్ డీఈఈ శ్రీనివాస్, ఏఈ సతీష్ తదితరులు ఉన్నారు.

## కర్ణాటకలో నాయకత్వ మార్పు దిశగా వేగంగా అడుగులు

### మే 30న కొత్త సీఎం ప్రమాణ స్వీకారం

బెంగుళూర్ మే 27.; కర్ణాటకలో నాయకత్వ మార్పు దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. మంగళవారం దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీతో కర్ణాటక సీఎం సిద్దరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ సమావేశమైన తర్వాత పరిణామాలు వేగంగా మారిపోతున్నాయి. సీఎం సిద్దరామయ్య గురువారం రాజీనామా చేస్తారని విస్తృత ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో సిద్దరామయ్య గురువారం గవర్నర్ను సమయం కోరడం, నాయకత్వ మార్పుపై అప్పుడే మాట్లాడతానని చెప్పడం ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా మే 30న కొత్త సీఎం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు కాంగ్రెస్ వర్గాల సమాచారం.శివకుమార్?తో ఆల్పాహార సమావేశంమంగళవారం దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీతో జరిగిన భేటీలో నాయకత్వ మార్పుపై అసలు చర్చే జరగలేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పష్టంగా చెప్పినప్పటికీ మార్పు దిశగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి సిద్దరామయ్య గురువారం కర్ణాటక గవర్నర్ థావర్చంద్ గెహ్లోత్ అపాయింట్మెంట్ కోరినట్లు సీఎంఓ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ వర్గాల సమాచారం ప్రకారం సిద్ధరామయ్య తన రాజీనామాను గవర్నర్ గెహ్లోత్కు సమర్పించే అవకాశం ఉంది. సిద్ధరామయ్య తన అధికారిక నివాసం 'కావేరి'లో గురువారం ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఇతర మంత్రివర్గ సహచరులతో అల్పాహార సమావేశం నిర్వహించనున్నారు. మాజీ ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా బెంగళూరులోని విధాన సౌధలో ఆయనకు సీఎం నివాళులు అర్పించారు. తర్వాత సీఎం మార్పునకు సంబంధించి అడిగిన ప్రశ్నలపై గురువారమే మాట్లాడతానని సిద్దరామయ్యచెప్పారువిడివిడిగా కలిసిన నేతలుదిల్లీలో మంగళవారం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలు సిద్ధరామయ్య, శివకుమార్లతో విడివిడిగా సమావేశయ్యారు. వారితో సుదీర్ఘ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా పదవి నుంచి తప్పుకోవాలని సిద్ధరామయ్యను అధిష్టానం కోరినట్లు సమాచారం. సిద్ధరామయ్యకు రాజ్యసభ స్థానం, కేంద్ర స్థాయిలో కీలక పాత్ర ఇవ్వజూపినట్లు వచ్చాయి. అయితే రాజ్యసభ ఎన్నికలు, కర్ణాటక శాసనమండలి ఎన్నికల గురించే చర్చించినట్లు సమావేశం తర్వాత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చెప్పారు. నాయకత్వ మార్పు గురించి కాదని చెప్పారు.చెరోసగం రోజులు పాలిద్దాం!గతేడాది కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్నప్పటి నుంచి నాయకత్వ మార్పుపై ఊహాగానాలు మొదలయ్యాయి. గత 18 నెలలుగా డీకే శివకుమార్ అనుచరులు ఆయన ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడతారని చెబుతున్నారు. ఇదేసమయంలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు సీనియర్ కాంగ్రెస్ నేత జి. పరమేశ్వరకు సీఎంగా అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com